Reg. No. 1118. 315866

విడిప్రతిక అణ్ణర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS Thursday, 9-12-1943 No. 210

కీవ్‌రంగాన జర్మనుసైన్యాల విజృంభణము

జ్మమెంకాకు రెండుమైళ్లలో రష్యనులు

మాస్కో, డిసెంబరు 8:—

జ్మమెంకాకు రెండుమైళ్ల దూరమున జర్మనుల భీకరపోరాటమునకు రష్యనుల తీవ్రముగ సమాధానము చెప్పుచున్నారు. నేల గట్టిపడుటతో యుద్ధక్షేత్రంగమంతయు మంటలమయ మగుచున్నట్లున్నది. చిర్నియాఖ్‌రంగాన వాన్‌మాన్‌స్టిన్ పట్టుదలతో తీవ్రముగ దెబ్బతీయుచున్నాడు. 1200 మైదలు 1700 వందలవరకు టాంకులతో ఇతని బలమం దున్నవనియు, పిరికాల్బలను విపరీత నష్టములకు గురియగుచున్నదనియు తెలియుచున్నది. జర్మనుదాడు లింకనూ విజృంభించవనుట కెట్టి చిహ్నమును లేదు.

సంకులసమరం

రాయిటర్స్ ప్రత్యేకవిలేఖరి ఇటుల వ్రాయుచున్నాడు:—

మాస్కో: టాంకులకు వాటుటికి ఫిరంగులకు సంకులసమరము సాగుచున్నది. రాత్రియంతయు జర్మనుల దెబ్బలను తట్టుకొనుచు రష్యనులు నిశ్చలముగ నిలచియుండిరి. ఒక రష్యను ఫిరంగుల స్థావరమునుండి 13 మార్లు జర్మను టాంకుల దాడుల నెదుర్చవలసి వచ్చెనన్న జర్మను లెంత పట్టుదలతోనున్నారో బోధపడగలదు. కీవ్‌రంగాన మాన్‌స్టిన్ తెచ్చినది నాల్గరటాంకుదళం. మిగతారంగములలో చైతన్యము పొడమనూపినపుడీ విశాఖరమైన ఎత్తుఱ సాగనేరవు.

రష్యన్ల పురోగమనం

నీపరువంపులోని రష్యన్లు ఈ లోపున జ్మమెంకావైపు పట్టుకొనిపోవుచున్నారు. చర్కాసీ ముఖమున గత 24 గంటలలో ఎనిమిది లేక పదిమైళ్లు పోయియుండిరి. దక్షిణముగ క్రివాయిరాగ్ వైపుకుగూడా పోవుచున్నారు. చర్కాసీ లక్ష్యంగా పెట్టుకున్న సేనలకు జ్మమెంకా వాయవ్యముగ నుండే రష్యనుసేనలకు ముప్పుమైళ్లుమాత్రమే ఎడమున్నది.

గత 24 గంటలలో క్రెమెంచెన్కరంగాన దక్షిణముగ 8 మైదలు పదిమైళ్లవరకు రష్యనుసేనలు పురోగమించినవి.

టర్కీ సాంతంగా యుద్ధంలోకి దిగుతుందా?

మిత్రసేనలకు సహాయంమాత్రం చేస్తుందా?

లండను, డిసెంబరు 8:—

రూటరు రాజ్యాంగవిలేఖరి యిలా వ్రాస్తున్నాడు:—టర్కీ ప్రెసిడెంటుతో కెయిరోనగరమందు జరిగిన సంభాషణల సారాంశముల విషయమై ప్రభుత్వప్రకటనలో ఏ దిన్నీ స్పష్టీకరించలేదు. టర్కీ కిన్ని ఇంగ్లాండు కున్నూ ఒకపడంబడికకలదు. అమెరికాతోను రష్యాతోను టర్కీకి చాలా గాఢమైన మైత్రికూడా కలదు. ఈ స్నేహసంబంధములను పురస్కరించుకొని ఈ ప్రపంచ సంగ్రామ పరిస్థితులలో అమెరికా ఇంగ్లాండు రష్యాలతో కలిసి టర్కీకూడా ఒక్కటిగా నిలువబడుటకు సిద్ధముగా ఉన్నదనే విషయము యీ సంప్రతింపు సమాలోచనలవల్ల విశదమౌతున్నది. వారిలో వారికి ఒక స్థిర నిర్ణయముకూడా ఏర్పడింది. ఇంగ్లాండుతో టర్కీ పరస్పర సహాయ పత్రమును వ్రాసికొన్నది. ఈ పరస్పర సహాయమును అనుసరించి టర్కీ వ్యవహరించుటకు నిశ్చయించింది. మధ్యధరాసముద్రంలో బ్రిటిషువారికి గల రాజ్యభాగములమీదకు గాని (లేదా ఫ్రాన్సుతాలూకు రాజ్యభాగముల మీదకుగాని) ఏ యూరోపియను రాజ్యమైనందండెత్తినట్లే బ్రిటనుకుగాని, ఫ్రాన్సుకుగాని టర్కీ తనకు సాధ్యమైన సహాయమంతయును చేయుటకు బడంబడియున్నది. కాని ఇంతకరకున్నూ యీ బడంబడిక పరతు ప్రకారముగా టర్కీయొక్క సహాయము న బ్రిటిషువారు కోరలేదు. టర్కీ ప్రభుత్వం ప్రస్తుతం స్వదేశరక్షణమే ప్రధాన విషయంగా భావించి తన విదేశాంగస్థితిని సమీక్షించుచున్నారనియు ఇందువల్ల లాభసాటిలేని భూవసతులను ఈ పన్నునుండి మినహాయింపవచ్చునని తెలియుచున్నది.

బ్రిటిషువారు యింతవరకు టర్కీని ఒత్తిడి చేయలేదు.

జర్మనీతో టర్కీప్రభుత్వం 11-7-41 తేదీన ఒక అనిశ్చితధపత్రమును వ్రాసికొన్నది. ఆ పత్రములోని షరతుల ననుసరించియే జర్మనీతో టర్కీ వ్యవహరిస్తోంది. కాని ఇంగ్లాండుతో టర్కీకిగల మైత్రిపత్రమూ షరతులకు ప్రతిబంధకములు జర్మనుమైత్రి పత్రమువల్ల కలుగనేరవని టర్కీ అనేక పర్యాయములు నొక్కివక్కాణిస్తు ఉన్నది.

కాని, ఇటీవల యుద్ధపరిస్థితులలో చాలా మార్పులు కలుగుటవల్లను, తత్ఫలితంగా పెహరానులో చర్చిలు, రూజవెల్టు, స్టాలిన సమావేశం జరుగుటవల్లను, టర్కీ కేవలం యుద్ధజోక్యం లేకుండా ఉండుటకు వీలు లేదనేవిషయమును ఇప్పుడు టర్కీప్రభుత్వం గుర్తించవలసియున్నది. ఈవిధంగా టర్కీ మిత్రమండలికి చేయగలసహాయము అమూల్యమైనది. ఇందువల్ల యింతోయుద్ధరంగంలో జర్మనీని దింపుటకు వీలగును. ఆవిధంగా యీ రెండోరంగంలో నికి జర్మనుసేనలు దూరప్రయాణం చేసినట్లవడంవల్ల జర్మనీకి చాలా ఒత్తిడి కలుగగలదు. అదిన్నీగాక రష్యా దక్షిణప్రాంతాలకు బ్రిటిషువారుగాని అమెరికావారుగాని టర్కీద్వారా అనేక యుద్ధసామగ్రులను సులభంగా సప్లయి చేయగలరు. అంతేగాక, టర్కీనుంచి హంగరీమీదకు రుమేనియా మీదకు మిత్రమండలి నౌకాదళంతో దండెత్తి పోవుటకు వీలుకలుగుతుంది. గ్రీసు చేరువగా ఏగియను సముద్రంలో జర్మనీకి సరిహద్దు పహారా స్థానములుగా నున్న లంకలనుకూడా వశపరచుకొనుటకు సాధ్యమగును. కాబట్టి మిత్రరాజ్యాలతో టర్కీ పూర్తిగా చేతులు కలిపి పనిచేసే యెడల ఇంకా అనేక లాభప్రయోజనాలు ఉన్నాయి. టర్కీ సైన్యం చాలా సమర్థమైనది. 20 లక్షుల టర్కీసేన యుద్ధరంగంలోకి రాలేదు. టర్కీ సైనికులు ధైర్యసాహసములకు చాలా పేరుపొందినవారు. బాగా గురిచూచి కొట్టగల నేర్పరులు. టర్కీ సైనికులకు ఆధునిక ఆయుధ పరికరములుకూడా సప్లయి చేయబడినవి.

మధ్యప్రాచ్యమునుండి సులభంగా శీఘ్రకాలంలో శత్రువుమీదకు లంఘించుటకు అవకాశాలు ఉన్నాయి. కాని, జర్మనులు కూడా 1934 సం॥ నుంచి, 1942 వరకు గడిచిన యీ యుద్ధసంవత్సరాలలో ఇస్తాంబుల్ నగరంమీద బాంబులవర్షం కురిపించియుండేవారు. కాని, యిప్పుడు జర్మనీ నిస్సారమైనస్థితిలో అలసియున్నది. ఈ పరిస్థితిలో జర్మనీకి మరొక కొత్త శత్రురాజ్యం బయలుదేరితే తాళగోలేదు. కనుక మరొక కొత్త రాజ్యంతో శత్రుత్వం కల్పించుకొనుట కిప్పుడు జర్మనీ వెరచుచున్నది. ఎందుకైనా మంచిదని ఎంచి బల్గేరియాలో జర్మనులు చేర్చవలసిన సైన్యములను చేర్చికొన్ని సన్నాహములు చేస్తూనేఉన్నారు. కాని, స్థావరదారులు అతివేగంగా విమానించే చర్యలు వారు చేయబూనుకొనరు. బల్గేరియాకూడా యీ యుద్ధంలో కక్షిదారుగా తయారయ్యేయెడల అట్టి సందర్భంలో బల్గేరియనులక్ష్యరణి ఎట్లా ఉంటుందో జర్మనులు గమనించవలసి ఉంటుంది. అతుకూటమునకు బల్గేరియా ఇదివరకువలె ఇప్పుడు వినయవిధేయతలను ఎక్కువగా చూపించడంలేదు. అటువంటి స్థితిలో జర్మనీని ధిక్కరించే రాజ్యంగా బల్గేరియాకూడా తయారైతే, జర్మనీకి కలిగే దురవస్థ మరింత దుర్భరం కాగలదు.

హెలట్రోవుతోను, కార్లెంహాల్లుతోను మాస్కోలో కలిసికొని యీడెనుగారు మాట్లాడినప్పుడు టర్కీ విదేశాంగమంత్రితోకూడా యీడెనుగారు మాట్లాడియుండిరి. ఆ సంభాషణ జరిగినప్పుడే జర్మనుప్రభుత్వానికి కొంతకుండెబెదురుగలిగింది అభియా ఇప్పుడు కెయిరోలో జరిగిన సంభాషణలవల్ల మరింత ఎక్కువైంది. జర్మనీకి కలిగిన అనుమానాలు ఇప్పుడు పూర్తిగా ఖాయపడియుండవలవు. ఈ యుద్ధంలో టర్కీ ఎక్కువగా జోక్యం కలుగజేసికొని ప్రవేశించగలదని జర్మనీకి అర్థమైంది. అయితే, టర్కీ తన సేనలతోసహా వచ్చి పూర్తిగా యుద్ధరంగంలోకి దిగుతుందా, లేక మిత్రసేనలు తన దేశంలో మజాకు చేయుటకు మాత్రమే సౌకర్య పరుపాయములను కలుగజేసి అవిధంగా సహాయం చేస్తుందా అని మాత్రమే జర్మను ప్రభుత్వానికి సంశయంగా వుంది.

4-వ పేజి చూడుడు

మార్షల్ దీవులపై దాడిలో ఆరు జపానునావల ముంపు

72 విమానాలు శత్రువులకు నష్టం

వాషింగ్టను, డిసెంబరు 6:—

అమెరికా నౌకాదళం డిసెంబరు నాల్గవ తేదీన మార్షల్ దీవులపై జరిపినదాడి ఫలితంగా ఆరు జపాననౌకలు ముంచబడినవి. నాల్గు దెబ్బతిన్నవి. అధమం 72 జపానువిమానాలు నాశనమై యుండును. క్వాజలిన్, ఎలెయ్, రాయి, వాట్జె దీవులలో శత్రుస్థావరములపై బాగా దెబ్బతీయబడెను. ముంచబడినవాటిలో రెండు చిన్న క్రూయిజర్లు, ఒక నూనెనావ, మూడు సరఫరా నావలు గలవు. మిత్రవిమానాలు ఆరు విమానఘ్నశతఘ్నుల కెర అయినవి. మన నౌక ఒకటి కొద్దిగ దెబ్బతిన్నది.

హ్యూన్‌ద్వీపకల్పయుద్ధం

హ్యూన్‌ద్వీప కల్పయుద్ధంలో ఆస్ట్రేలియను సేనలు వేరోగ్రామునును జేరెను. ఫీన్ స్ఖఫీన్‌పై సేనలు రెండుమైళ్లు పురోగమించెను. 195 టన్నుల బాంబులు గ్లోసెస్టరు అగ్రమునపై వర్షించబడెను. గస్మాటా విమానాశ్రయంపై విమానములు క్రిందుగ వెళ్లి బాంబులువేసెను.

సిన్‌యాంగులో చైనాసేనలు ప్రవేశించెను

చుంకింగు, డిసెంబరు 8:—

సూనాన్ రాష్ట్రానికి దక్షిణంగా జపాను ముఖ్యస్థావరమైన సిన్యాంగులో చైనాసేనలు కొచ్చినవని చైనాప్రభుత్వప్రకటన తెలుపుతున్నది.

చాంగ్షా జపానువశం

చైనా మధ్యరంగంలోని చాంగ్షా 15 రోజుల ముట్టడి జరిగినమీదట శుక్రవారం వుదయం జపానుసేనల వశమయ్యెనని చైనా అధికారప్రకటన తెలుపుచున్నది.

మిత్ర విజయంలో స్మట్సుసేనాని విశ్వాసం

కెయిరో, డిసెంబరు 8:—

జనరలు స్మట్సుసేనాని పత్రికాప్రకటన గానిస్తూ తనుకటికంటె యిపుడు తనకు విజయంలో మరింత విశ్వాసం వున్నట్లు తెలిపిరి. చరిత్రలో అతిప్రాముఖ్య సంభవాలు యిటీవల కొన్నివారాలుగా జరుగుచున్నవనియు, మిత్రసాయుకులు విజయసాధనకై ఆలోచనలు జరిపి కొన్ని నిర్ణయాలకు వచ్చియున్నారనియు, మిత్రదేశాలకుఅంతిమ విజయం తప్పదనియు స్మట్సుసేనాని అభిప్రాయం తెలిపెను. ప్రపంచ పాతక్యవస్థలు అంతరించిన విభావికాలంలో ప్రపంచమున కొప్పమార్పులు తప్పక కలుగును. మానవులు సౌఖ్యతేవనము కల్గియుండుటకు మంచిరోజులు రానున్నవి. ప్రపంచంలో పలుదేశాల సహకారం మిత్రదేశాలకు ఉన్నది. మిత్రదేశాల మధ్యగల పరస్పర వైక్యభావము సహకారభావముల వల్ల ప్రపంచ నూతన వ్యవస్థను సాధించుట కష్టంకాదని వారు ప్రకటించిరి.

బలవంతంగా యుద్ధనిధి వసూలు చేయరాదు

రైతుకష్టాలను గురించి అడ్వయిజరుకు విన్నపం

మదరాసు, డిసెంబరు 9:—

శ్రీ భారతీరంగా, గో. లక్ష్మీనారాయణ, వెంకటసుబ్బయ్యగారు, ఆంధ్రరాష్ట్రీయయితుసంఘంతరఫున నేడు అడ్వైజరు శ్రీ రామమూర్తిగారిని దర్శించి ఒక విన్నపము దాఖలుచేసిరి. జిల్లాలలో ప్రభుత్వంవారి కొనుగోలు ఉద్యోగులు ధాన్యాని కిస్తున్న ధర మార్కెటు ధరకన్న తక్కువగ నుండనియు, అందుకే రయితుల ధాన్యం మిల్లుయజమానులు కొనుటలేదనియు, ప్రభుత్వంవారి కంట్రోలుధర పెంచాలనియు కోరిరి. సర్వాభివృద్ధి కార్యక్రమం ప్రకారం కొన్నిచోట్ల పంటలు పండిస్తూవుంటే పాసునియమాల నతిక్రమించినట్లు కేసులు చేయబడి కఠినశిక్షలు విధింపబడుచున్నవి గావున అట్లా జరుగకుండా చూడవలెనని కోరిరి. రాయలసీమ కరువు ప్రాంతాలందును, విశాఖజిల్లా తుఫానునష్టం పొందిన రయితులకు డబ్బు అప్పు యిప్పించి కలపయిప్పించేయేర్పాటులు చేయుగోరిరి.

రయితులను యుద్ధనిధి యిమ్మని, ఋణపత్రాలు కొనమని బలవంత పెట్టరాదనియు, స్టాంపుపన్ను, వస్తు విక్రయం పన్ను యెక్కువ చేయుట రయితులకు కష్టంగా నుండనియు విన్నవించిరి.

అడ్వైజరు శాంతంగా విని తగు విచారణ చేయుదునని చెప్పినట్లు తెలియుచున్నది.

రాజకీయఖైదీలు

పై ముప్పురు నేడు అడ్వైజరు స్ట్రాచీ గారిని చూచి, వస్తుపనుల వృద్ధివలన రయితులకు కలుగుచున్న కష్టంగూర్చి తెలిపిరి.

సర్ హ్యూహుడుగారిని దర్శించి, రాజకీయ నిర్బంధితులను అన్యరాష్ట్రములందుంచుటవలన, ఆరోగ్యంచెడుచున్నదనియు, వారిని స్వరాష్ట్రమునకు మార్చవలెననియు, అశ్రద్ధానులయినవారినైన విడువలచేయవలెననియు కోరిరి.

25 గురు డిటెన్యూలను మరతులు లేకుండా విడిచితిమనియు, మిగిలినవారి గురించి క్రమేపి ఆలోచించుదునని, యితర రాష్ట్రమునందున్న (అమరావతి, డామో) మదరాసు డిటెన్యూల మార్పునుగురించి, ప్రస్తుతం కొనున్న మున్ముందు ఆలోచించుదునని యూ హుడుగారు నుడివినట్లు తెలియుచున్నది.

తంజావూరు డిటెన్యూలు

అడ్వైజరు హుడుగారు నేడు తంజావూరునుండి తిరిగివచ్చిరి. అచట డిటెన్యూలు న్న తెయిలును స్వయంగా చూచి, అందున్నవారు చెప్పిన యిక్కట్టులనుగూర్చివినిరి.

ఆంధ్రవేపరుమిల్లులో పని నిలుపుదల

మాతృభాషలో విద్య

గుంటూరు ఉపాధ్యాయసంఘ సభ తీర్మానం

గుంటూరు, డిసెంబరు 8:—

6 వ తేదీ గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాలలో శ్రీ మానిడిపూడి వెంకటరంగయ్యగారి అధ్యక్షతక్రింద ఉపాధ్యాయ సంఘము తరపున సభయేర్పాటుచేయబడెను. శ్రీయుతులు పి. నరదరామకృష్ణయ్య, డి. యస్. సుబ్రహ్మణ్యం, (ఆంధ్రక్రైస్తవకళాశాల), డా॥ వి. రామస్వామి, డా॥ టి. సత్యనారాయణ (ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాల), శ్రీయుత వంగూరి సుబ్బారావు (హిందూకళాశాల) మాట్లాడుచు ఇంటరు మీడియటులో ఇతరశాస్త్రములు, చరిత్ర, అన్నితెలుగులో బోధించవచ్చునని నుడివిరి. ఇంటరుమీడియటులో అన్నివిషయములు తెలుగులోనే బోధించవలెనని తీర్మానము ఆమోదింపబడెను.

ప్రభుత్వకర్తవ్యం

ఆంధ్రమహాసభ కార్యదర్శి సూచన

రాజమహేంద్రవరములోని ఆంధ్రపేపరు మిల్లు మూయబడిన విషయమై ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారి కీక్రింది ప్రకటన గానిస్తున్నారు:—

రాజమహేంద్రవరములోని ఆంధ్రపేపరు మిల్లువంటి గొప్ప పారిశ్రామిక సంస్థ మదరాసురాజధానిలో మరొకటి లేదు. 1920 వ సంవత్సరములో వెదురునుండి కాగితపు పల్పు తయారుచేయుటకై 10 లక్షల మూలధనముతో ఇది ఒక లిమిటెడ్ కంపెనిగ స్థాపింపబడెను. త్వరలోనే మూలధనం 80 లక్షలకు అధికం చేయబడెను. కాకితంపల్పు మాత్రమే కాక కాకితమునుకూడ మిల్లులో తయారుచేయవలయునని సంకల్పింపబడెను. 1935 సంవత్సరంలో 21 సంవత్సరముల అగ్రిమెంటుపై కలకత్తాలోని దయరాం అండు సన్సువారు మిల్లుమూసేజి మెంటు బాధ్యత వహించిరి. వీరు 8 సంవత్సరముల కాలము మిల్లును నిర్వహించిరి. ఆటుపిమ్మట బొంబాయిలోని కైటాను ఆప్టికంపెనివారు మూసేజింగ ఏజంటులగ నియమింపబడిరి.

40 లక్షల మూలధనం

ఈ 20 సంవత్సరములకాలంలో వాటాలు డిబెంచర్ల రూపమునకు మరి ఇతరవిధముల జాదాపు 40 లక్షలు పెట్టుబడిచేయబడినది. 1942 సంవత్సరమునుండి మిల్లు యొక్క మార్టుగేజి డిబెంచరు హోల్డర్లు ట్రస్టీలుగ కైటాను ఆప్టికంపెనివారు మిల్లును నిర్వహించుచున్నారు.

అయినను ఆంధ్రపేపరుమిల్లు మాత్రం బొగ్గు లేనందువల్ల మిల్లులో పని జరుగలేదనియు అందుచే మిల్లు మూయబడినదనియు ఒకవార్త ప్రకటింపబడినది. పెక్కుమంది పనివారికికూడ ఉద్యోగము నుండి విరమించుకొనవలె నని నోటీసులు ఇచ్చినట్లుకూడ తెలియుచున్నది. మొదట కొంతికాలం బొగ్గు లేకయే మిల్లులో పని జరుపబడెనని తెలియవచ్చుచున్నది. ఇప్పుడు కూడ అదేవిధంగా ఎందుకు పనిచేయరాదో స్పష్టమగుటలేదు.

ప్రభుత్వమువారి జోక్యము

మొదటి నుండియు మద్రాసు ప్రభుత్వం వారికంపెనీవిషయంలో అధికమగు శ్రద్ధ వహించుచుండిరి. ప్రభుత్వమువారి కోరికకు

4-వ పేజి చూడుడు

ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని పాటించాలి

శ్రీ. బి. కామేశ్వరమ్మగారి ప్రకటన

కొవ్వూరు, డిశంబరు 8:—

అ. భా. మహిళాసభ స్థాయిసంఘసభ్యురాలు శ్రీమతి బి. కామేశ్వరమ్మగారి కీక్రింది ప్రకటన గానిస్తున్నారు:—

అఖిలభారత మహిళాసభ స్థాయిసంఘ సమావేశము ఢిల్లీలో క్రిందటి నెల 21, 22 తేదీలలో జరిగినది. సుమారు 29 ప్రతినిధులు అన్ని ప్రాంతముల నుంచి వచ్చిరి. రాబోవు ఏప్రిల్ నెలలో బొంబాయిలో అఖిలభారత మహిళాసభ; జరుపడానికి తీర్మానించినారు బంగాళాదేశములోని క్షామవిషయమై చాలా చర్చ జరిగి క్షామానికి కారణాలు తెలుపు ఒక విచారణసంఘమును పెట్టవలెనని దేశములో వున్న క్లిష్ట పరిస్థితులు తగ్గవలెనంటే దేశనాయకులను విడుదలచేసి బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచడం అవసరమని ఏకగ్రీవంగా తీర్మానించినారు. బెంగాలులో పిల్లల పోషక సంస్థలు పెట్టి వారిని పోషించడానికి తగినంత ధనం పోగుచేయడానికి సభవారంగీకరించిరి.

రావుకమిటీ హిందూ లా సవరణబిల్లును త్వరలో చట్టములకంగా అమలులోకి రావటం అవసరమని దానికి తగిన ఆందోళన ప్రచారము స్త్రీసంస్థలు పూనుకొని చేయవలెను. గవర్నమెంటువారు ఆబిల్లులకు ప్రజాభిప్రాయము స్వీకరిస్తుగా వున్నదని చాటుచున్నారు. ఇది ఒక పెపము నిజంగా ప్రజాభిప్రాయాన్నే పాటించితే సర్కారు కనుక అయితే భారత నాయకులను వదలిపెట్టండని దేశానికి స్వాతంత్ర్యము కావాలని ప్రజలు ఘోషపెడుతోంటే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?

తెనాలి రాజకీయ ఖైదీల విడుదల

తెనాలి, డిశంబరు 7:—

తెనాలి తాలూకా వాస్తవ్యులు శ్రీ ఎల మంచిలి వెంకటప్పయ్య (పెదరావూరు), శ్రీ పాలడుగు అంజయ్య, శ్రీ పాలడుగు భూమయ్య, శ్రీ పాలడుగు హనుమంతరావు, శ్రీ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, శ్రీ పదరపల్లి సుబ్బయ్య, శ్రీ మేకా సుబ్బారావు, శ్రీ ముసునూరి చలపతిరావు, శ్రీ చందు నాగభూషణం, శ్రీ యడ్లపల్లి అనంతనాగ బసవ పున్నయ్య, (మంగళూరు) గార్లు తమ శిక్షాకాలమును గడపి బళ్ళారి జైలునుండి విడుదలగాబడి నిన్నటిరోజున తెనాలికి వచ్చిరి.

సూయజ్‌ను
సాధారణంగా
వద్దనలేరు

148

తృప్తి, ప్రశాంతత

హాయిగొల్పే ఒక కప్పు టీ త్రాగిన తరువాత—అనగా 'నరసూ' టీ అన్నమాట. టీ కాని, కాఫీ గాని మెప్పుకో పలసివచ్చినప్పుడు 'నరసూ' ఆసేది గృహనామమై నెలసివున్నది.



నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.
సేలం.
దక్షిణ ఇండియా

MNK-22.TG.

అమ్మకము

(1) విశాఖపట్టణం టౌన్‌లో సర్వే బ్లాకు నెం. 17 రు. య. 4-96 సెం. జమీందారి జిరాయితి మెరకభూమి (నివేశన స్థలము) వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీకి దగ్గర.

(2) విశాఖపట్టణము తాలూకా, మర్రిపాలెం గ్రామంలో, శ్రీ. 18 రు పట్టా, య. 1-15 సెం. జమీందారి జిరాయితి భూమి నీళ్ళ తోట యున్నది. వివరములకు:—

టి. జి. దాసు,
392, మింట్ స్ట్రీట్, మద్రాసు.

ప్రకటన

నారాయణం సుబ్రమణ్యంను ... ది 24-11-43 నుండి నా కొట్లో గుమాస్తాగా మానివేసినాను గనుక అతనువద్ద పై తారీఖునుండి నా తరఫున ఏ విధమైన పరుకులు ఖరీదు చేసినను ఏ విధమైన వ్యాపారం చేసినను నేను జవాబుదారికానని యీమన్మంది కి యిందుమూలముగ తెలియపరచడమైనది.

చలవాది నాగభూషణం,
యిత్తడివ్యాపారం, ఏలూరు, 7-12-43.

నోటీసు

బందరు చమ్మనగిరిపేట కాపురస్తులు శ్రీ తాడికొండ రామబ్రహ్మముగారి నాల్గవకుమార్డు మాధవరావు తెలియచేయడమేమనగా.

నేను నా తండ్రిగారితోను సోదరులతోను సంబంధము లేకుండా "తాడికొండ యస్. ఆర్. బి. ఫన్ మాధవరావు" అనే పేరుతో స్వతంత్రముగా 6-10-41 తేదీ నుండి రాబర్టసన్ పేటలోని మునిసిపల్ నెం.10/361 రు కొట్టులో నూలువ్యాపారము చేయుచున్నాను. గావున నా వ్యాపారముతో నా తండ్రిగారికి సోదరులకు ఎట్టి సంబంధముగాని బాధ్యతకాని లేదని తెలపడమైనది.

తాడికొండ మాధవరావు,
బందరు, 4-12-43.

తోట విత్తనములు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు	రు. 1-8-0
,, ,, ఇంగ్లీషు కూరలవిత్తనములు	రు. 3-0-0
,, ,, యిండియన్ కూరలవిత్తనములు	రు. 1-8-0
,, రకాలు పండ్ల చెట్లవిత్తనములు ...	రు. 6-0-0
,, రకాల తోటాకూర విత్తనములు ...	రు. 6-0-0
,, రకాల బీటనులు	రు. 6-0-0

ఎం. దేవప్ప అండ్ సన్,
ఫ్లోరిస్టు, బెంగుళూరు సిటీ.

రీగల్ వండర్ స్టోన్

సాటిలేని రేజర్ బ్లేడ్ షార్పెనర్



* క్రొత్త రేజరుబ్లేడ్లు ఖర్చు తగ్గించును.
* కొలది క్షణాలలోనే బాగుగా పదును పెట్టును.
* మీ జీవితకాలమంతా పనిచేస్తుంది.
* నిత్యఖర్చు లేమీ వుండవు.
* మిక్కిలి చౌక.
* ఉపయోగించడం చాలా సులువు.
* నేస్టీ రేజరును వాడు ప్రతివారికి తప్పనిసరిగా అవసరమైనది.
* అన్నిరకాల రేజరుబ్లేడ్లకు పదును పెట్టును.

వెద్దషాపు లన్నింటిలోను అమ్మబడును

రీగల్ యేజన్సీస్, పో. బా. 3, వెల్లూరు (నార్త్ ఆర్కాటు).

దీనిని డిస్ట్రిబ్యూటర్ల వద్దగూడ స్టాకు లభించును:

మెసర్స్ వి. వి. జైన్ స్టోర్సు, 5/6, బజార్ రోడ్డు, మైలాపూరు, మద్రాసు.
,, శ్రీ దుర్గా ఏజన్సీస్, గాంధీపేట, గుంటూరు, (ఎం. ఎస్. ఎం.)
,, ఆంధ్రాజనరల్ స్టోర్సు, మచిలీపట్నం
వాడపల్లి గంగాధర కర్మగారు, మెయిన్ రోడ్డు, ఏలూరు, (పశ్చిమగోదావరి).
మెసర్స అబ్దుల్‌కరీం అండ్ కో., విజయనగరం (బి. ఎన్. ఆర్.)
మెసర్స యసిన్ జనరల్ స్టోర్సు, మెయిన్ బజారు, కర్నూలు.
మెసర్స వి. కృష్ణ & సన్సు, అనంతపురం.

ఘనసారదివ్యతైల

ఎరుపు, పసిమి, తెలుపుగల శరీరము, మూత్రపు మంట, స్త్రీల కనుముఖాగ్నులకు కజ్జాయం. ఆనాపానమునకు చందని అత్తరు సహా శెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

టి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ చతుర్దశి 1948 సం॥ డిసెంబరు 10 శుక్రవారం

సూ॥ చతు రా 10-13 కృత్తి సా 5-46 వర్జ్యం లేదు.

సూ॥ పూర్ణిమ డిసెంబరు 11 శనివారం

శ॥ పూ రా 10 17 లో సా 6 20 వర్జ్యం ఉ 10-9 ల 11-47 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ త్రయో॥
గురువారము

ఆంధ్ర పేపరు మిల్లు

రాజమహేంద్రవరము నందలి ఆంధ్ర పేపరు మిల్లునుగురించి, ఆంధ్రమహాసభ సంయుక్తకార్యదర్శియగు జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ప్రభుత్వమునకు గావించిన విజ్ఞప్తిని పేరొకటో, ప్రకటించి యుంటిమి; అదేమి దురదృష్టమో గాని, ఆరంభము నుండియు నీ మిల్లుయొక్క జీవితము "దినదినగండము వేయి యేండ్లాయు"స్సుగ నున్నది. గోదావరీతీరమున నీపరిశ్రమను స్థాపించి ఇరువదేండ్లు దాటినది. దీనితోపాటు ఇతరప్రాంతములలో నెలకొల్పబడిన కాగితపు పరిశ్రమలు అద్భుతముగ అభివృద్ధినొంది, విరివిగ లాభముల గణించి యొసగుటయే గాక కాగితముకొరకు భారతీయుల పరాధీన స్థితిని చాలవరకు తొలగించుచున్నవి. కాని ఆంధ్ర పేపరు మిల్లు మాత్రము మొదటినుండియు విఘ్నరంపరలకు గురి యగుచు, పెట్టుబడి దారులకును, ఆంధ్ర జన బాహుళ్యమునకును గూడ్డ చాల నిరాశాభంగము గల్గించె నని చెప్పుట సత్యదూరము గాదు. కాని, సంగ్రామారంభమునుండి ఈ మిల్లు తిరిగి పనిచేయ ప్రారంభించుటచే యుద్ధపరిస్థితులచేలభించిన అపూర్వ కాశీయులవలన— నీ పరిశ్రమ పాతచిక్కుల నన్నిటిని సర్దుకొని, అచిరకాలములోనే నూతనోజ్జీవముతో విజృంభింప గల దని ప్రజ లాశించుచుండిరి. అట్టిస్థితిలో "బాగ్గు లేక" ఈ యంత్రాలచక్రములో పని లుపవలసివచ్చె నని మిల్లు వరిపాలకులు ప్రకటించుటయు, "పనివారిని వెడలిపోవలసిన". దని నోటీసు కొసకుటయు విస్మయము గల్గింపక మానదు.

కాగితపు పరిశ్రమ — ఆయుధ నిర్మాణమువంటి యుద్ధ పరిశ్రమ గాకపోయినను— ప్రభుత్వమువారి సమయమున మిక్కిలి శ్రద్ధ వహింపవలసిన పరిశ్రమలలో ముఖ్యమైనది. ఈ దేశమున ఉత్పత్తి యగుచున్న కాగితము, ప్రజావసరతల సగభాగమున కైన జాలదు. అందుచే, నీ దేశము ప్రతివత్సరము 30 లక్షల హం. వె. కాగితము దిగుమతి చేసుకొనుచుండెను. గత మూడు వత్సరములలో యుద్ధ పరిస్థితులచే దిగుమతులు తగ్గిపోవుటచే, ప్రజలును ప్రభుత్వమును కూడ, దేశమునందలి మిల్లులలో ఉత్పత్తి యగు కాగితముపైననే పూర్తిగ ఆధారపడవలసి వచ్చినది. అత్యల్ప మగు నీ యుత్పత్తిజాలకు ప్రజ లెట్టి అవస్థలు పడుచున్నదియు ప్రభుత్వమువారికి తెలియనిది గాదు. ఇట్టి స్థితిలో కాగితపు మిల్లులకు గావలసిన ముడిపదార్థములకును, అధిక దిగుమతులకును ప్రత్యేక సౌకర్యముల నొసగి, కాగితముల ఉత్పత్తి నిరంతరాయముగ సాగునటుల జూచుట ప్రభుత్వము వారి ప్రథమ కర్తవ్యము. అట్టిచో, రాజమహేంద్రవరమునందలి కాగితపు యంత్రాలయమును "బాగ్గు" లేక పనిమానవనిచ్చుట కంటె విపరీతము కుండదు.

ఈ సందర్భమున మదరాసు ప్రభుత్వముపై ప్రత్యేకమగు బాధ్యతగలదు. చెన్నరాజధానియందున్న కాగితపు పరిశ్రమ ఇదియొక్కటే. సరు 40 లక్షల రూపాయల ఈ పరిశ్రమయందు పెట్టుబడి చేయబడియున్నది. ఇది పూర్తిగ పనిచేయునో, చెన్నరాష్ట్రమునకు గావలసిన కాగితమున నగభాగ మీ మిల్లు నందే తయారు చేసుకొన వచ్చును. మదరాసు ప్రభుత్వముగాని ప్రజలుగాని కాగితము కొరకు పడుతగ ఆందోళన పడనక్కరలేదు. అందుచే, రాష్ట్రమునందలి ఏకైక పరిశ్రమను సంరక్షించుటకును, రాష్ట్రమునందలి కాగితపు కరవును తొలగించుటకును గూడ, మదరాసు ప్రభుత్వమువారీ మిల్లు వ్యవహారములను పరిశీలించి, వెంటనే మిల్లు తిరిగి పనిని ప్రారంభించు నటలొనర్పవలసి యున్నది.

వీరపత్ని

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అర్ధాంగి శ్రీమతి వెంకటరమణమ్మగారు ఈ నెల 6-వ తేది ఏలూరులో అకాలంగ మృత్యువుకు బలి అయిన దన్న హృదయ విదారకమైన వార్తను నేడు మా రాజమండ్రి విలేఖరి మాకు అందజేశారు. శ్రీ అన్నపూర్ణయ్యగారు రమారమి నాలుగేండ్లుగా కాపురగృహమే స్వగృహంగా కాపురం చేస్తున్నారు. ప్రాణావసాన సమయంలో కూడ ఏమి చెంత లేకుండా గతించటంచే ఈమె గాథ మరింత విషాదభరితమైంది. ఎంతకాలంగా ఈ సతీమణి సాహచర్యంతో కృషిస్తూ వచ్చిందో, సమస్త బాధ్యతలు దిగినప్పుడైనా ప్రభుత్వవారు శ్రీ అన్నపూర్ణయ్యగారి ఎదుకు విడుదల చెయ్యలేదో ఆ వివరం మాకింకా తెలియదు. ఏమైనప్పటికీ ఈవిషాదసంఘటన ప్రభుత్వ ప్రతిష్ఠను ఎంతమాత్రం పెంచబోదు. శ్రీ అన్నపూర్ణయ్యగారికి సంభవించిన వియోగం కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా అజద్ గారికి వాటిల్లిన ఆపదను జ్ఞప్తికి తెస్తున్నది. స్వాతంత్ర్య సంరంభంలో భర్తకు చేదోడు వాదోడై భర్తతోబాటు తాను కూడ ఇదివరకొకమారు జైలు అనుభవించి, నేడీ విషంగా దివి కేగిన శ్రీమతి వెంకటరమణమ్మగారు ఆదర్శ సతీతిలకమని చెప్పదగును. దుస్సహమగు సతీ వియోగానికి పాత్రులైన శ్రీ అన్నపూర్ణయ్యగారికిన్నీ, వసిగందు లగు వారిపుత్రీపుత్రులకున్నూ హృదయపూర్వకమైన మా సానుభూతిని అందజేస్తున్నాము.

మిత్రమండలి ఆర్థిక సమావేశం

దేశముఖ్‌గారు అమెరికా వెళ్ళెదరు

మదరాసు, డిశంబరు 9:—

వచ్చేసంవత్సరం ప్రారంభంలో వాషింగ్‌టన్‌లో జరగనున్న మిత్రమండలి ఆర్థిక సమావేశము (ఎకైడ్ మానిటరీ కాన్ఫరెన్సు)ను పురస్కరించుటకు రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ డి. డి. దేశముఖ్‌గారు అమెరికా వెళ్లనున్నారు. ఇండియా ప్రభుత్వమునకు ఆర్థిక సలహాదారుడుగా నున్న సర్ రిచర్డ్ గ్రగరీగారున్నూ ఇండియానుండి వెళ్లే ప్రతినిధులలో ఒకరుగా వుంటారు. అని ఇండియన్ నేషన్ (కలకత్తా) పత్రిక న్యూఢిల్లీ విలేకరి వ్రాస్తున్నారు.

కొత్త అడ్వొకేట్లు

శ్రీ పోట్ల లక్ష్మయ్య, శ్రీ టి. ఎ. కృష్ణదాసాచారి, ఎస్. ఎం. మహిబూబ్ గారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్పబడినారు.

బెంగాల్‌లో అనాథులగు హిందువులు

కాశ్మీరులు వెలుపలికి తీసికొని పోవుచున్నారు

కలకత్తా, డిసంబరు 8:—

బెంగాలునందలి హిందూ అనాథజనమును, స్త్రీలను పురుషులనుగూడ కాశ్మీర్లు బెంగాలు వెలుపలికి తీసికొనిపోవుటవల్ల భారతదేశ హిందువులును, ముఖ్యముగా బెంగాలు హిందువులు ఆందోళనజెందుచున్నారనియు, ఇంతవరకు యిట్టివారు 140 మంది తీసికొని పోబడిరనియు, వీరికి శైలు వారి జాక ఒక్కొక్కరికి 5 రూపాయల చొప్పున భోజన ఖర్చులిచ్చుటకు బెంగాల్ ప్రభుత్వమువారు అంగీకరించిరనియు ఇట్టి సౌకర్యమును యితర హిందూ ధర్మసంస్థలిచ్చకపోయిరనియు అ. భా. హిందూమహాసభ వర్కింగ్ ప్రెసిడెంటు డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారు ఒక ప్రకటనలో తెలపుచున్నారు.

ఇందువిషయమై తాను బెంగాల్ ప్రధానితో ఉత్తరప్రత్యుత్తరములు చేయగా ఈ సౌకర్యమునే యితర హిందూ సంస్థలిచ్చుటకు ఆయన అంగీకరించెను. కాశ్మీరులు పోనుజేసిన ఆ హిందూ అనాథలను కూపరము చేయుటకు కాశ్మీర్లు అంగీకరించలేదు. వెలుపలికి తీసికొని పోయినవారిని హిందూ కాశ్మీరకళశము చేయుదుమని కాశ్మీర్లు చెప్పినను అట్టివారిలో స్థానికులకు విశ్వాసములేదు. ఇదియిట్లుండ నేను యిందువిషయమై బెంగాలు ప్రధానికి వ్రాయగా కాశ్మీరులు హిందువులను తీసికొనిపోవుట హిందువులకు యిష్టములేదు గనుక తీసికొని వెళ్ళగూడదని తాను వుత్తరువు చేసెదనని బెంగాలు ప్రధాని చెప్పెను. కష్టస్థితిలోనున్న వారికి సహాయము చేయుటయే కాక ఉద్దేశ్యమని కాశ్మీర్లు చెప్పుచుండుచే, నా సూచనను అంగీకరించుటకు వారి కెట్టి ఆక్షేపణ యుండగూడదు అని శ్యామప్రసాదముఖర్జీగారు చెప్పుచున్నారు.

హిందువులను మహమ్మదీయ మతములో కలుపుటలేదు

కలకత్తా, డిసెంబరు 8:—

వాఘ్థానీవాగ్రాం నివాసియగు అతహర్ అహమ్మద్ ఒక ప్రకటన గావించుచు మహమ్మదీయ మతము స్వీకరింపనంగీకరించినగాని బెంగాలు నందలి అన్నిమహమ్మదీయ ధర్మసంస్థలు హిందువులకు భోజనము పెట్టుటలేదని వి. డి. సావర్కర్‌గారు గావించిన ప్రకటన నిరాధారమని చెప్పుచున్నది. హిందువులను మహమ్మదీయులుగాను, మహమ్మదీయులను హిందువులుగాను చేయు ప్రయత్నమే జరుగుటలేదనియు, అన్ని సంస్థలు హిందువులకును మహమ్మదీయులకును సహాయము చేయుచున్నవనియు ఆమె చెప్పుచున్నది.

డైమండు హార్బరులో క్షామనివారణ కార్యముల తనిఖీ

కలకత్తా, డిశంబరు 8:—

ఈస్టరను కమాండు (ప్రాచ్య సేన) సేనాధిపతియగు లెఫ్టెనెంటు జనరలు మేసగారు యిటీవల డయమండు హార్బరు ప్రాంతమునకు వెళ్లి క్షామ నివారణ కార్యములలో జరిగిన అభివృద్ధిని యాచిరి.

ఫజ్లులీ హక్కు ఆరోగ్యాభివృద్ధి

కలకత్తా, డిశంబరు 8:—

ఏ. కే. ఫజ్లులీ హక్కుగారి ఆరోగ్యము అభివృద్ధియైనదనియు, నిన్నటి నుండి నేడు ఆయనస్థితిలో అభివృద్ధి కన్పట్టెనని యు చేటిసాయంత్రము వైద్యులుచేసిన ప్రకటనవల్ల తెలియుచున్నది.

కలకత్తాలో 29 మరణములు

కలకత్తా, డిసెంబరు 8:—

కలకత్తా, పరిసరములయందలి ఆసుపత్రులలో నిన్న నిరాధారులగు రోగులు 29 మంది మరణించిరి. 50 మంది క్రొత్తవారిని చేర్చుకొనిరి. 39 మందిని పంపివేసిరి.

ఢిల్లీలో రేషనింగు

రాజప్రతినిధి మొదలు సామాన్య పౌరునివరకు

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

ఢిల్లీలో ఆహారపదార్థముల ముఖ్య సప్లయి వారగు పంజాబులో రేషనింగు ప్రారంభము కాగానే అనగా రాబోవు సంవత్సరము మార్చినుండియు ఢిల్లీలో గూడ రేషనింగు అమలు చేయవచ్చును.

భారతదేశ రాజధానియగు ఢిల్లీలో ఆదరణ్యాయము రేషనింగువిధానమును అమలు చేయవలెనని గత స్టేట్ కౌన్సిలు సభలో ఆహారచర్చ సమయమున చాలామంది కోరియుండిరి. ఆహారశాఖ సభ్యులగు సర్ జె. శ్రీనివాసాచారిగారు ప్రస్తుత్తిరపుసంగతు ఖరారుపరిచయమున రేషనింగు అధ్వయిజరు ఢిల్లీ అధికారులతో సంప్రదించెదనియు, సాధ్యమైనంత త్వరలో రాజప్రతినిధి మొదలు సామాన్యపౌరునివరకు అందరికి సమగ్రమగు రేషనింగు విధానమును అమలుచేయుట తమ ఉద్దేశ్యమనియు చెప్పియుండెను.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణము

లామెంబరు వద్దకు స్త్రీల రాయబారము

బొంబాయి, డిసెంబరు 8:—

భేటియా స్త్రీ మండలి పక్షమున శ్రీమతి మూల్‌జీ దయాపరుపతి మున్నగువారు ఇండియా ప్రభుత్వ లా మెంబరు గౌ॥ సర్ ఆళోక్ రాయ్ గారి వద్దకు రాయబారము వచ్చి హిందూ ధర్మశాస్త్రము విషయమై మండలివారి అభిప్రాయములను తెలిపిరి. ప్రస్తుత సమయమున అమలులోనున్న హిందూధర్మశాస్త్రమును క్రోడీకరణము పట్ల ప్రధానకర్తవ్యమనియు, ఈ క్రోడీకరణము పూర్తియగువరకు గొప్ప మార్పులు చేయరాదనియు, అప్పుడు అవసరమైన మార్పులు, సంస్కరణలు చేయవచ్చునని యు వారు చెప్పిరి.

రాయబార వర్గమువారు చెప్పిన దానిని తాను విచారింతునని లామెంబరు చెప్పెను లేపు ఉదయము ఆయన మున్షీపతి మున్నగు వారితో కూడిన రాయబార వర్గమునకు దర్శన మిచ్చి గుజరాటు మెయిలులో బరోడా మీదుగా ఢిల్లీ వెళ్లును.

క్రికెటు యోధునికి సత్కారము

బొంబాయి, డిసెంబరు 8:—

బొంబాయిలో 5 మతములవారు పాల్గొన్న క్రికెటు ఆటలో అద్వితీయమగు ప్రతిభ చూపిన విజయహజారేగారికి నేడు కాథలిక్ జింఖానాలో ఘనమగు సత్కారము జరిగెను. క్రికెటు అభిమానులు ఆతనికి 12 వేల పైగా రొక్కమును సమర్పించిరి. మహమ్మదీయపక్షము నోడించుటకును, తుదిఆటలో లీయమగు హిందూపక్షము తమ్ము ఓడింపకుండ చేయుటకును విజయహజారేగారు సాధనభూతులైరి.

బెంగాలుమనీ లెండర్సు ఆక్టు

ఆశాస్త్రీయము కాదు

ఫెడరల్‌కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

ప్రాంతిసరీ నోట్లకు సంబంధించినంతవరకు బెంగాలు మనీ లెండర్సు ఆక్టు (ఋణదాతల చట్టము) చెల్లదని నిర్ణయము పొందుటకై దాఖలు చేయబడిన రెండు అప్పీళ్లను నేడు ఫెడరల్ కోర్టువారు ఏకగ్రీవముగా కొట్టివేసిరి. మద్రాసు హైకోర్టుతీర్పు ఈ విషయములో వర్తించునని యు, అపీలు నిరసకరదనియు న్యాయమూర్తులు అభిప్రాయపడిరి. ఈ కేసులో అపీలుదారు ఖాళ్సా బ్యాంక్ ఆఫ్ కామెర్సు, ప్రతివాదులు కమాల్ కృష్ణదాస రాయ్‌ఛౌధరీ, బ్రజలాల్ మైత్రాగారలు.

ఛాంగ్ కైషేకు మహాటు బాటనుల సమావేశం

న్యూఢిల్లీ, డిశంబరు 8:—

జనరలు ఛాంగ్ కైషేక్‌గారు కెయిరోనుండి నంకింగుకు ఇండియామీదుగా ప్రయాణం చేస్తూ ఇండియాలో ఒక వైమానికుల తిర్బీగు కేంద్రమును దర్శించిరి. అప్పుడు సర్వసేనాని బూయీ మాంటుబాటెన్ ప్రభువుగారు కూడా హాజరైరి. పరస్పర కుశలసమాచారములు అడిగినమీదట ఛాంగ్ కైషేకుగారు మాంటుబాటెన్ ప్రభువును సైనికులకు కొంత హితబోధనమని కోరిరి. ప్రసంగానంతరం బూయీ మాంటుబాటెన్ ప్రభువు ఢిల్లీకి ప్రయాణమైరి.

ప్రజోపయోగమున్నకై ఉన్నిబట్టలు

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

భారతదేశమునందలి ఉన్ని మిల్లులన్నియు సైనికులకు కావలసిన బట్టలను తయారు చేయుచుండెను. ఇకముందు ఈ మిల్లులు సివిలియను ప్రజలకు కావలసిన బట్టలను గూడ తయారు చేసి సరఫరా చేయును. ఇందుకై ప్రభుత్వము వారొక స్కీము తయారుచేసియున్నారు. ఈ స్కీము ననుసరించి ఉన్నిబట్టలు బాబోవు మాసమున ప్రజలకు లభింపగలవు.

10 కాంగ్రెసు వాదుల అరెస్టు

అహమ్మదాబాదు, డిశంబరు 8:—

జిల్లామేజిస్ట్రేటు అనుమతిలేకుండ సభ జరిపినందుకు గాను వీరంగం తాలూకాలోని పుగా గ్రామములో 10 మంది కాంగ్రెసువాదులు జే. ర నిబంధనల ననుసరించి అరెస్టుచేయబడిరని తెలియుచున్నది.

బ్రిటిషు దిస్వాయరు ముందు

లండను, డిసెంబరు 8:—

వల్వర్హాంప్టన్ అను డిస్ట్రియటు నష్టమైన మని ఆడ్మిరాల్టి ప్రకటన జారుపుచున్నది. గతించిన నావికుల కుటుంబాలకు యీసమాచారం తెలుపబడెను.

రామెల్ బాల్కన్ సైన్యాలు

యుగోస్లావియాలో విజృంభణ మొదలుపెట్టెను

లండను, డిసెంబరు 8:—

మార్షలు రామెల్ బాల్కన్ సైన్యాలు యుగోస్లావియాలో దేశభక్త సేనలు ఆక్రమించుకొనియున్న భాగాలపై భారీ ప్రమాదయుద్ధం సాగించుటకు మొదలుపెట్టినవని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు. కైరో గోటర్కి ప్రతినిధితో జరిగిన మిత్రనాయకుల సంభాషణలవల్ల ప్రపంచదృష్టి యంతయు యిపుడు బాల్కన్సులపై సారింపబడియున్న యీ సమయమున యీ సమాచారమును ప్రాముఖ్యతతో యుగోస్లావు స్వతంత్ర సేన ప్రచురిస్తున్నది. అతి దారుణ యుద్ధం జరుగుచున్నదని మార్షలు టిటోగారి వార్త తెలుపుచున్నది. జర్మనులు గ్రీసు ఆల్బేనియా ఆస్ట్రియా మున్నగుచోట్లనుండి కొత్తసేనలు దెచ్చారని, వారికి బల్గేరియనులు, క్రొయేషియనులు, చెట్నికులు తోడ్పడుచున్నారనికూడా తెలుపబడుచున్నది.

యుగోస్లావు ప్రకటన యింకా యిట్లనెలపెను. బాస్నియాలో సాజెవో ట్రావిక్, గార్‌మోజో, మోస్టారియా, హెర్జెగోవినాడ్రినో, డీనకోగారోబ్రో ప్రాంతాలలో అతి తీవ్రయుద్ధం సాగుచున్నది.

జర్మనులు క్రొయేషియా వరకు దూసుకొనిపోవు ఉద్దేశ్యంతోను, లిబూనాది దక్షిణ కడ్డకు దాటుకొనే ఉద్దేశ్యంతోను వైరోజే అను పట్టణమును చొచ్చిరి. మానిడ్రోనియాలో యుగోస్లావుసేనలు కిజివో, గాస్టివు ప్రాంతాలందు జయప్రదంగా పోరాడుచున్నవి.

1918 ఉదంతం మళ్లీ సంభవింపదు

జర్మనీ విజయంలో గెబెల్సు విశ్వాసం

లండను, డిశంబరు 8:—

జర్మను ప్రచారమంత్రి డాక్టరు గెబెల్సుగారు ఒక రైల్వేపనివారిసభలో యీలా ఉపన్యసించారని జర్మనురేడియో నిన్న రాత్రి ప్రకటించెను. జర్మనులకు విజయం తప్పనిసరి విశ్వాసంతో మనం శత్రువులు కూటక ప్రచారమును లక్ష్యంచేయము. మన సిన్నటికిని పరతులతో గాని యితరత్రాగాని లొంగిపోము. 1948 సంవత్సరములో జర్మనులు వెనక 1918 లో వలె జర్మనులు కారు. అప్పటి బలహీనతయకర్వ్యమ మనకి పుడు లేదు. మనదేశమును నెరిగిన ప్రతివానికి జర్మనీకి విజయం తప్పదని నిర్ధారణగా తెలియగలదు. 1918 సంవత్సరం ఉదంతము మళ్లీ యేమాత్రం సంభవించదు. జర్మనులందరు హిట్లరు చుట్టును నిలుతూ ఉక్కుచట్టమలె అభేద్యమై అతని ఆజ్ఞలను శిరసావహించు చుండగలరను సంగతి గ్రాహ్యమగును.

లండనులో టాగూరు సమాజం

విరాళాలకై విన్నపం

లండను, డిసెంబరు 8:—

టాగూరు సొసైటీ లండనులో టాగూరు సమాజం స్థాపించుటకై ఇంగ్లాండులోని మెరికాలోను విరాళాలకై ఒక విజ్ఞప్తి ప్రకటింపనున్నది. ఈసంఘ సహాయ్యకార్యదర్శి శ్రీ బి. రాయి చౌదరిగారు రు 5000 విరాళ మొసగిరి.

సంఘ కార్యవర్గ సభ్యులుగా యీక్రింది వారు ఎన్నుకోబడిరి. అధ్యక్షులు శ్రీ పి. బి. సీల్. సహాయ్య కార్యదర్శులు శ్రీ చౌదురీ శ్రీ ముజందారు, కోశాధికారి శ్రీ ఏ. ఎన్. బోసుగార్లు 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. వారిలో 7 గురు ఆంగ్లేయులు.

మాస్లీని విచారణ చేయాలని పార్లమెంటు సభ్యుల ప్రతిపాదన

బెర్న్, మినిస్టరు, డిశంబరు 8:—

బ్రిటిషు ఫాసిస్టు నాయకుడు మాస్లీని విచారణ చేయాలని 27 మంది పార్లమెంటు సభ్యులు ఒక ప్రతిపాదనను సంతకం చేసియున్నారు. ఆ విషయమై పార్లమెంటులో వర్షకు అవకాశం కూడా యివ్వాలని వారు కోరనున్నారు.

భారత క్షామనివారణకు భూరి సహాయము

లండన్, డిశంబరు 8:—

బ్రిటనులో సందుల వ్యాపారము చేయు టూత్ బ్రూయర్ ప్రసిద్ధ కంపెనీవారు భారతక్షామనివారణ నిధికి 10 లక్షల పౌండ్లు (లీర్ అయిదు కోటి లు) ఇండియా హైకమిషనరు సామ్యుల్ రంగనాథన్ గారికి పంపిరి. ఈ మహోదారమగు క్రియగా భారతదేశము పంపు ఇండియా కార్యాలయమువారు కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

జపాను క్యాబినెటు అత్యవసర సమావేశం

డిశంబరు 22 వ తేదిని టోజోగారు జరుపుతారు

న్యూయార్కు, డిశంబరు 8:—

జపాను ప్రధాని జనరలు హిడేకి టోజోగారు టోకియోలో డిశంబరు 22 వ తేదీని జపాను క్యాబినెటు, జపాను గవర్నరులు, గారియా ఫార్మోసా గవర్నరు జనరలుల యొక్క అత్యవసర సమావేశం జరుపుతారని టోకియో రేడియో వార్త తెలుపుచున్నది. యుద్ధసామగ్రి ఉత్పత్తి పెంచుటకును, ముఖ్యంగా విమానాలసంఖ్య ఎక్కువ చేయుటకును, సూచనలు గానున్నవి. జనరలు టోజోగారు యిపుడు పరిస్థితులు క్లిష్టంగా ఉండుటవల్ల ప్రసంగిస్తారు.

పునర్నిర్మాణ నిధి నేర్పరుపవలెను

మిల్లుయజమానుల కోర్కె

బొంబాయి, డిసెంబరు 8:—

తమవద్దల అలవెన్సులను హెచ్చింపవలెనని బట్టల మిల్లుయజమానులు కోరుచున్న కోర్కెను విచారించుటకు ఇండియాప్రభుత్వముచే నియమింపబడిన కమిటీ నేడిచ్చట సమావేశమయ్యెను. పునర్నిర్మాణనిధి నొకటి నేర్పరుపవలెనని మిల్లుయజమానుల పక్షనిధులు కోరిరి. ఈవిషయము 2½ గంటలపు చర్చింపబడెను. యుద్ధానంతరము యంత్రసామగ్రి ధరలు యుద్ధకార్యధరలకంటె యిబ్బడిగా నుండునని మిల్లుల ప్రతినిధులు వాదించిరి. ఈ వాదమును నిర్ధరించుటకు వారు లెక్కలు తయారు చేయుచున్నారు. ఈ లెక్కలు డిసెంబరు 18 తేదీన కమిటీయెదుట నుంచబడును.

మైసూరు కాంగ్రెసువాదుల విడుదల

బెంగుళూరు, డిసెంబరు 8:—

సంస్థానమునం దింకను చెరసాలలలో నున్న డిటెన్యూలను రాజకీయ ఖైదీలను విడుదలచేయుటకు మైసూరు ప్రభుత్వము వారు గావించిన నిర్ణయానుసారము మైసూరు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్యం, వర్కింగ్ కమిటీ సభ్యులగు కే. టి. భాష్యం, ఎన్. సి. తిమ్మారెడ్డి మున్నగు డిటెన్యూలు 19 మంది నేడు బెంగుళూరు జైలునుండి విడుదలచేయబడిరి.

డి. ర. నిబంధనల ననుసరించి ఖైదు చేయబడిన రాజకీయఖైదీలు, డిటెన్యూలందు, అనగా దాదాపు 50 మంది నేడు విడుదల చేయబడిరనియు, ఇప్పుడు సంస్థానములో రాజకీయఖైదీలుగాని, డిటెన్యూలుగాని యెవ్వరు లేరనియు తెలియుచున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ గౌరవపట్టములు

బెజవాడ, డిసెంబరు 6:—

మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షులు డా॥ బి. డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారికిని, ఇంపీరియల్ అగ్రికల్చరల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరగు రావు బి. బి. శ్రీనివాసరావు సి. ఐ. ఇ. గారికిని డాక్టర్ ఆఫ్ సైన్సు గౌరవపట్టము నొసంగు విషయమై ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు గావించిన సూచనను ఛాన్సెలరగు గవర్నరు దయతో అంగీకరించెను.

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారికిని, సిద్ధాంతి టి. వెంకటసూర్యప్రసాదరావు గారికిని ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు "కళాప్రపూర్ణ" అను గౌరవపట్టము నొసంగెదరు.

శ్రీ కల్లూరు సుబ్బరావుగారి కుమార్తె మరణము

హిందూపురం, డిసెంబరు 7:—

అనంతపురంజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ కల్లూరు సుబ్బరావుగారి కుమార్తె కీ॥ శే॥ సీతాబాయమ్మగారు ఈ వార్తరాసిన సేవామందిరమున మరణించిరి.

ఈమె చాలాకాలంగా క్షయవ్యాధితో బాధపడుచుండెను. ఈ మె మరణమునకు కొద్దిరోజులకు పూర్వమే శ్రీ సుబ్బరావుగారి అనుమతిపై జైలునుండి పెరోలుపై విడుదలచేయబడిరి.

ఈ మె మరణకాలమున శ్రీ సుబ్బరావుగారు దగ్గరలేకుండిరి.

సావిత్రినాటకం ఫార్సు ఒక సవరణ

ఏలూరు, డిసెంబరు 6:—

ఏలూరులో సావిత్రినాటకం ఆడవలసి యుండిన సందర్భమున పదరుసాటకం అర్థ శ్రీమతి సంధ్యారాణిని, ఆమె కుమారుని పోలీసువారు అరెస్టుచేసిరని ప్రకటింపబడినది. తరువాత విచారింపగా, వారు అరెస్టు చేయబడలేదనియు, ప్రేక్షక

శావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పీ. పీ. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

బహిష్టు - నెలబుతరబడిగా నిలిచిపోయినచో 'కమలా 8' (రిజిస్టర్డు) వాడి లేకుండా, యథాప్రకారం ఋతుస్రావమగుచేయుచున్నది. సంతానసిద్ధానికిగూడా పనికివస్తుంది. మూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మెండిచ్యాధులకు ప్రత్యేక మందు మూ. 5/- పి. పి. అ. 12 వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.
స్టాకిస్టులు:—మెడికల్ స్టోర్సు, గుంటూరు.

రాయలసీమ క్షామనివారణ

భూరివిరాళం - మసానీసతి ఏర్పాట్లు

ధర్మవరం, డిసెంబరు 4:— శ్రీయుత కొండా వెంకటప్పయ్యపంతులు గారు శ్రీ హట్టి శంకరరావు మున్నగువారితో గలసి నిన్న యీతాలూకా కుంటిమద్దిగ్రామమునకు వెళ్లి అచటికి సమీపమునున్న వెల్లోడల్లె క్షామనివారణకేంద్రములో పనిచేయుచున్నవారి సౌకర్యమునకై లౌకధాన్యము సమ్ముటకై తగిన యేర్పాట్లు చేసివచ్చిరి.

ఆలిండియా వుమెన్ నేషనల్ కౌన్సిల్ పక్షమున బొంబాయినుండి శ్రీమతి మసానీ సతిగారు 10 వేల రూపాయల చెక్కును శ్రీ పంతులుగారికి పేర పెన్న పంపియున్నారు. క్షామప్రాంతములలో కష్టపడి పనిచేయుచున్న స్త్రీలు ఇండ్లలోనే సుఖముగా నుండి కూలువడకుటకై యీధనము సుపయోగింపవలెనని వారి యభిప్రాయమట. త్వరలో శ్రీమతి మసానీ సతిగారు ఇచటకు వస్తుమనియు తగినయేర్పాట్లు చేయవలె ననియు తెలిపిరి.

అమ్మకానికి సిద్ధం

పొగాకు ధర్మా మీటర్లు

అమెరికాలో తయారుకాబడిన పైలరు కంపెనీవారి నాణ్యమైన ధర్మామీటర్లు వర్తకులకు టోకుధరలకు యివ్వబడును. వివరములకు వ్రాయుడు.
THE ANDHRA SCIENTIFIC CO., LTD. MASULIPATAM.
And also 4. BLACKERS ROAD, MADRAS.

నాణ్యమైన సరకులు — BRINDA PRODUCTS MADURA — సరసమైన ధరలు

ప్రస్తుతపు నాగరికత ననుసరించి తయారింపబడిన అన్నిరకముల

రెడీమేడ్ దుస్తులు

మంచి నాణ్యమైన గుడ్డతో, పెక్కువిధముల కుట్టుపనితో తయారించి భారీగా అమ్ముతున్నాము. అన్ని వూళ్లలోను అమ్మకపు యేజంట్లు కావలెను. మంచి కమీషన్, తగిన సలహాలు.
వివరములకు వ్రాయుడు: బృందా రెడీమేడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, 15 టవున్‌హాల్ రోడ్, మధుర.

అగ్ని, మోటారుకారు భీమాకు

•యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

రక్త-దోషాంతక



రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.
6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0
DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.
డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్
సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).
బ్రాంచి : ముకరంజాహిరోడ్డు, వరంగల్.

గుల్లుమార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అహ్మదాంజనా డిపో, తెంగుమూరు నిజి.

బొంబాయి ఆంధ్రమహాసభ

భవననిర్మాణానికై ఉపసంఘ నియామకం

బొంబయి, డిశంబరు 8:— బొంబయి ఆంధ్రమహాసభ 1832 వ సం॥లో బొంబయి ఆంధ్రుల సర్వతోముఖాభ్యుదయాభివృద్ధికని స్థాపింపబడింది. ఈ మూడుయేండ్లుగా వివిధ మార్గాలలోనా కార్యనిర్వాహకులు, కార్యకర్తల సభ్యులు సాధారణసభ్యులు చూపే పట్టుదలకలవారు ఇతర ఆంధ్రుల సహకారంవలన ఈ 1 సం॥లలోనూ అభివృద్ధి పొందడమేకాకుండా తేజంతో తలచూపుతూ వుంది.

మొన్న కార్తీకపౌర్ణమినాడు సాయంత్రం రిజిస్ట్రేషన్ యాక్టుకింద మహాసభ రిజిస్టరు చేయబడిందికూడా. దానిమీద ప్రస్తుతం ఆంధ్రులుకంటే ప్రజ్వలించే నిత్యతేజోకాంక్షచేత మహాసభకి శాశ్వతమైన కార్యాలయం వుండాలనే కోర్కె సభ్యులలో ప్రబలింది. ఇప్పుడు కార్యాలయంకలదు తక్కువయినా పురుషులేకాక స్త్రీలుకూడ సామాన్య కార్యక్రమాలలో పాల్గొంటూ వారి ప్రత్యేకశాఖకూడ నడుపుతూ వుంటారు. పిల్లలకి తెలుగు బాగా నేర్పుతగులు (Extension Classes), కర్ణాటకసంగీత తరగతులుకూడా మహాసభవారు ఏర్పాటుచేసి నడిపిస్తున్నారు. అంటే ఇతర రాష్ట్రాంధ్రులు నివసిస్తున్నా తమ 'తెలుగుతనం' పోకుండా తామూ తెలుగుతల్లి పిల్లలమే అనే నట్లు గర్వించాలి. ఇలాటి కార్యక్రమాలన్నింటికీ స్థలం మనది అని వుంటేనే కాస్త సమంగా సాగవు. ఈ కోరిక ఫలితంగా క్రిందటి మంగళవారంనాడు మహాసభ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ప్రస్తుతం మహాసభ కార్యాలయానికి చేరువగానున్న స్థలం సంపాదించి అందులో భవనం కట్టించి, కార్యాలయానికి సమావేశాలకి, అటపాటలికి, ఎవరైనా వేళనుండి అప్పుడప్పుడు వచ్చే ఆంధ్రుల బసకి అవకాశాలుండేటట్టు చేయాలని నిశ్చయించేరు. దీని ముఖ్యప్రాయం పైని చెప్పినట్లు ఈ ఏర్పాటులవల్ల ఇక్కడి ఆంధ్రులకి సాంఘిక జీవనం, దాంతోబే వచ్చే అభ్యుదయం పెంపొందాలన.

ఈ సమావేశంలో భవననిర్మాణానికై కర్యనడిపించడానికి ఉపసంఘ ఏర్పాటు చేరు. శ్రీ కె. హనుమంతరావుగారు, దివాన్ బహదూర్ నారాయణరావు విఠల్ శాయనగారు, శ్రీ డు. సూర్యనారాయణమూర్తిగారు, శ్రీ శిష్టా వెంకట్రావుగారు, శ్రీ చాపలి నాగేశ్వరరావుగారు సభ్యులుగ ఎన్నుకోబడ్డారు. ప్రస్తుతం శ్రీ నాగేశ్వరరావుగారు కన్వీనర్‌గా ఈ ఆంధ్రమహాసభా భవననిర్మాణసభని సమావేశపరచి అధ్యక్షుని ఎన్నుకుంటారు. ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఆంధ్రమహాసభాధ్యక్షుడు శ్రీహనుమంతరావుగారు అప్పుడే స్థలం అమ్మబోయే ఒకరిద్దరితో సంప్రదింపులు చేస్తున్నారు.

ఈ విషయమై కార్యనిర్వాహక వర్గము, భవన నిర్మాణసభవారు, రాష్ట్రాంధ్రులకు, బొంబయి ఆంధ్రులకు వారందరి సహాయ సహకారం పొందడానికి కొద్దిరోజుల్లో విజ్ఞప్తి చేస్తారు.

తాడేపల్లిగూడెంనుండి ధాన్యం ఎగుమతి

తాడేపల్లిగూడెం, డిశం 1:— గత ఆదివారములో అంత్యమయ్యే వారములో తాడేపల్లిగూడెం గ్రామును పర్యటించిన ఆఫీసరు శ్రీ ఐ. వి. శేషగిరిరావుపాయుగారు ఆయా ప్రాంతముల ప్రజలవుపయోగము నిమిత్తము సుమారు 22000 కేటన్నుల బియ్యమును యిక్కడినుంచి మద్రాసు, బళ్లారి, కొచ్చిన్, విశాఖపట్టణము, మలబారు, కడప ప్రాంతములకు రవాణా చేయించిరి.

బందరులో ఆంధ్రనాట్యకళాపరిషత్తు సమావేశపు ఏర్పాటులు

బందరు, డిశంబరు 5:— ఆంధ్రనాట్యకళాపరిషత్తుయొక్క మహాసభలు బందరులో 1944 సం॥ము ఫిబ్రవరి నెలాఖరులో జరుపుదురనియు, తత్ప్రయుక్తములు పరిషత్తు అధ్యక్షులు చేబూనిరనియు తెలియుచున్నది.

బందరులో హిందూమత ప్రచారక సంఘస్థాపన

బందరు, డిసెంబరు 5:— హిందూమత ప్రచారము జిల్లాలో జరుగుటకు "హిందూ మత ప్రచారక" సంఘమొకదానిని నిన్న సాయంకాలము స్థాపించిరి. ఈ సంఘమునకు శ్రీ తిటవర్తి నాగభూతిరావుగారు అధ్యక్షులుగను, రావు బహదూర్ కోడింటి హనుమంతరావు పంతులుగారు, కాశీపట్నపు నరసింహమూర్తిగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ జడ్డు సూర్యకళ్యాణరావుగారు కోశాధిపతిగను, కాశీరావుగారు, పుచ్చా నరసింహముగారు కార్యదర్శులుగను, మరి 14 మంది ప్రముఖులు కలకమిటీ ఎన్నుకొనబడెను. సంఘస్థాపనతోనే వెయ్యి రూపాయలు చందాలు వేయబడెను. యింగు సమయమై శ్రీ యస్. కామేశ్వరరావు నాయుడుగారు చేసిన కృషిని సభికులు మిక్కిలి ప్రశంసించిరి.

శ్రీ వెంకటపార్వతీశ్వరకవులకు సన్మానం

రాజమహేంద్రవరం, డిసెంబరు 7:— ఈ నెల 12, 13 తేదీలలో రాజమహేంద్రవరంలో శ్రీ వెంకట పార్వతీశ్వరకవులకు సన్మానం జరుపబడును. సన్మానసభకు శ్రీ కొండి రామమూర్తిగారు అధ్యక్షులు. శ్రీ మిర్జాపురం రాజుగారు ప్రారంభకులు. ఆంధ్ర ప్రచారిణీగ్రంథస్థాపకులైన శ్రీ॥ శ్రీ॥ కొప్పూరి చంద్రారెడ్డిగారి పైలవర్ణ చిత్రమును శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు ఆవిష్కరించెదరు. ఆ సన్మాన సంఘాధ్యక్షులు శ్రీనివాస ఆప్పారావుగారు ప్రకటించుచున్నారు.

బెజవాడ

డిశంబరు 8:— బెజవాడవరకులు శ్రీ మాతేటి వీరరాఘవయ్యశ్రేష్ఠిగారు స్పెషల్ మేజస్ట్రేటుగా నియమింపబడినందులకు కీ॥ గౌరవార్థము మిత్రబృందంవారు విందు గావించిరి. విందు పిమ్మట జరిగినసభకు శ్రీ కోటి కామరాజుగారు అధ్యక్షులుగా నుండిరి.

వేగేశ్వరపురం

డిశంబరు 5:— నేటిదినం శ్రీ సత్య గురేశ్వరస్వామిగారు రచించిన 'భారతలహరి' అను ఖండకావ్య సంపుటి శ్రీ ఏలూరిపాటి రామభద్రయ్యగారికి కృతిగ ఇవ్వబడెను. కృతిసమర్పణసభకు శ్రీ పెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

గుంటూరు

డిశంబరు 8:— నిన్న రాత్రి గుంటూరుజిల్లా రోటరీక్లబ్ సమావేశము శ్రీయుత దేశరాజు హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతన క్రింద జరుపబడెను. ఈసమయమున గొప్పవందు యేర్పాటుచేయబడెను. అధ్యక్షులవారు రోటరీక్లబ్ గవర్నరు పి. రామరావుగారికి సన్మానపత్ర మర్పించిరి.

బళ్లారి

డిసంబరు 3:— ఆగడి లక్ష్మీనారాయణశెట్టిగారి దూది ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ పారంభోత్సవమును, నిన్న, జిల్లాకలెక్టరు ఫ్రేజర్‌గారు జరిపిరి.

మ్యూనిసిపల్ హైస్కూలు ఆటపోటీ బహుమతిపంపకము నిన్న ఫ్రేజర్‌పతిగారు జరిపిరి. ఫ్రేజర్‌గారధ్యక్షత వహించిరి.

నిడదవోలు

డిశంబరు 6:— నిన్న సాయంత్రము నిడదవోలువారు శెట్టిపేటగ్రామంలోని శ్రీ శివరామకృష్ణ గ్రంథాలయ వార్షికోత్సవము కొప్పవరపు లక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ డా॥ జీడిగుంట కామరాజుగారు, గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కేసుని కృష్ణమూర్తిగారు ఉపన్యసించిరి.

రాజమహేంద్రవరము

డిశంబరు 6:— స్థానిక ఉపాధ్యాయ పండిత పరిషత్తు వార్షికోత్సవం నిన్నటిదినం శ్రీ ముల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగినది.

డిసెంబరు 8:— నిన్న మధ్యాహ్నము ఆలకట్టుతోటలోను, నిన్నరాత్రి నాగులచెరువుదగ్గరను సుమారు 80 తాటియాకు ఇండ్లు కాలిపోయెను.

వెలుగొండ

వెలగొండ, డిసెంబరు 2:— ఈ యూరికి, గడచిన నెల మొదటివారమున, మార్కాపురానుండి, 2240 బస్తాల పప్పు, 18 రైల్వే వాగులయందు ప్రభుత్వమువారినే దిగుమతి చేయబడెను. రూపాయకు 5½ సేర్లు వంతున అమ్మకలేదనిస్థానికాధికారులకు యుత్తర్వు చేయబడినందున, పప్పులు అమ్ముటకు వీలులేదనియు, రూపాయకు 10 సేర్లవంతున యీ ప్రాంతమున అమ్ముట ఉచితమనియు తహశీల్దారువారు ప్రభుత్వమువారికి తెలియజేసిరి. అందువల్ల ప్రభుత్వమువారు యిచ్చపడక మరల ఈ మూటలను పెనుకకు పంపివేయవలయునని యుత్తర్వుచేసిరి. ఈ వారములో పంపివేయబడునని తెలియుచున్నది.

పొన్నూరు

డిశంబరు 6:— పొన్నూరు యువజనసంఘ సాధారణ సభ్యుల సమావేశము శ్రీ కొల్లిపర వ్యాసనారాయణగారి అధ్యక్షత క్రింద జరిగెను. ఈదినమువారు నూతన కార్యవర్గమును యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు శ్రీ పులిగొండ సుందరరామశాస్త్రి, సహాయాధ్యక్షులు శ్రీ కె. వి. అంజనేయులు, కార్యదర్శి శ్రీ కొమ్మూరి సాంబశివరావు, సహాయ కార్యదర్శి తూనగుంట్ల తోశయ్య, కోశాధికారి శ్రీ ఆలపాటి వెంకటరత్నంగార్లు.

డిసెంబరు 8:— పొన్నూరు ఆర్యవైశ్య యువజనసంఘ మహాజన సభవారు శ్రీ కొల్లిపర వ్యాసనారాయణగారి అధ్యక్షత క్రింద సమావేశమై నూతన కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు : శ్రీ పి. సుందరరామశాస్త్రిగారు, కార్యదర్శి : శ్రీ కొమ్మూరి సాంబశివరావుగారు, సహాయులు కార్యదర్శి : శ్రీ టి. తోశయ్యగారు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసెంబరు 9 — 1-0 గం.

పవరను 1-కి	(టోకు ధర)	52-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-2-0
పెట్లా బంగారు	(తులం)	75-10-0
గోల్డు మూసా తు 1-కి		74-14-0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	128 2-0
వెండి తులం 1-కి		1-4-0

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గణించుకొనండి ఇది గీటురాతిపై ఆపలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు గ్రోత్త ఉంగరాలు కొంటిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore

ఎల్. జి. ఇంగువ

ప్రకటన

మా కాంతాదారులకు ఇందుమూలమున మనవిచేయునదేమనగా, మేము అనుకొనని విధముగా, ముడిసరుకులు, ప్యాకింగుల ధరలు క్రమేణ పెరిగిపోవుచుండుటవల్ల, మా చేబరకము ఎల్. జి. ఇంగువను పెనుకటి ధరలకు యివ్వలేక పోవుచున్నాము. ఆ కారణమును బట్టి నేటినుండి ధరలు దిగువ తెలిపిన రీతిగా విధిలేక పెంచవలసి వచ్చినది.

1 పౌ॥	రు. 2-4-0	1 శేరు	రు. 1-8-0
½ ,,	1-2-0	½ ,,	0-12-0
¼ ,,	0-9-6	¼ ,,	0-6-0
		ఒకపలం	0-3-0

రకములో మార్పులేక మామూలు నాణ్యతనే నిలిచియున్నందువలన యీ కొద్దిపాటి ధరల హెచ్చింపును మా కాంతాదారులు సహృదయులై అంగీకరించెదరని విశ్వసించుచున్నాము.
లాల్ జీ గోధు
సౌకార్ పేట, - - మద్రాసు.

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER

సోలారు టైపు

బలిష్టమైన భాగములు. — నూనె చాలహెచ్చుగా యిచ్చును.



సులభమైన పనితనము. — దిగుబడికి గ్యారంటీ ఇవ్వబడును.

ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటువంటి స్పెషల్ వరం డ్రైవు అమర్చబడినందున చులకనగా నడవడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బిల్ వీల్సు అవుసరములేదు.

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకునుంచి వెంటనే డెలివరి యివ్వబడును.

మాన్యుఫ్యాక్చరర్సు :
డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగు వర్క్సు, బెజవాడ.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు :
ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.
ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

చౌపాటీ సముద్రతీరము - బొంబాయి.

సర్వసాధారణమైన ఈ స్థలములో, వేలకొలది బొంబాయి పురజనులు మదముతో అనుదినము స్నాన మాచరించుట కేతెంతురు.

అట్లే హిందూదేశమందు లక్షలాది జనులకు, సుగంధ మిశ్రితమైహాయినిచ్చు హామామ్ సబ్బుతో స్నాన మాచరించుట సంతోషదాయకము.



టాంకో సేల్స్ డిపార్టుమెంటు ముద్రాసు - పరిశీలించారు.

హామామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు

బ్రాంచి ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., బొంబాయి - బొంబాయి.

No. T. S. 4314

తే — యా — కు — క — థ — నెం. — 6



తేయాకును జల్లెడపట్టుట.

యంత్రదశ

తిడియాన్ ఆకులయొక్క నిరర్థము నిలువచేసిన తరువాత తేయాకు జల్లెడ పట్టుటకు సిద్ధముగా వుండును.

తేయాకును జల్లెడ పట్టి తరగతులుగా విభజించుటకు పూర్వము దాని యందుండు కాలము ఇతర పదార్థములను ఏరివేయబడును. జల్లెడ పట్టు యంత్రములపై చిన్న ఆకులు పెద్దగాని నుండి వేరుపరుచబడును.

వివిధములైన తరగతులు ప్రత్యేకించబడి, వేరు వేరు పెట్టెలలో నింపబడి సిద్ధము చేయబడును.

శ్రద్ధగా ప్యాకింగు చేయుటకు శీఘ్రముగా బట్వాడా చేయుటవలన మీకు చేరునప్పటికి తేయాకు తాజాగా, సౌరభముతో గూడియుండును.

బ్రూక్ బాండ్



ప్రశస్తమయిన కార్ బ్యాటరీ

యని ప్రపంచ మంతట పేరు గాంచినవి.

Exide BATTERIES

కార్ స్టార్టింగుకు, లైటింగుకు

మరిన్ని వివరములకు వీలియమ్ వర్సులియారు అడ్రసుమీద వ్రాయండి.

సోలే ఏజెంటు: —

ది జనరల్ యులెక్ట్రిక్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్.

మాగ్నెట్ హౌస్, మౌంటురోడ్, మద్రాసు.

ముంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, హైదరాబాదు.

Rx. 703

రాజమండ్రి ఆంధ్ర పేపరు మిల్లు

1-వ పేజి తరువాయి

మీడ నీ రావుబహదరు వి. అళ్వారుచెట్టిగారు ఈకంపెనీ నిర్మాణమునకు పూనుకొనిరి. ప్రభుత్వపురుషులే అన్ని విషయములను పరిశీలించి లాభకరమగు విధమున పరిశ్రమను నిర్వహింపవచ్చునని అభిప్రాయ మొసగిరి. పరిశ్రమలకు ప్రభుత్వసహాయ మొసగుపట్టము కింద ప్రభుత్వమువారి కంపెనీకి 4 లక్షల రుణ మిచ్చిరి. వెదురుసప్లయి విషయములో ప్రత్యేక సౌకర్యముల నొసగిరి. మిల్లులో ఉత్పత్తియగు కాగితములో కొంతభాగం కొనుటకు కూడ ప్రభుత్వంవారు అంగీకరించి యుండిరి.

ప్రభుత్వంవారే నిర్వహింపవలెనను కోరిక

ఈ ఫాక్టరీని ప్రభుత్వమువారే పూర్తిగ స్వాధీనపరచుకొని నిర్వహింప వలయునని పలు కార్మికులు ప్రభుత్వమువారిని యెన్నిమారు పర్యాయములు కోరిరి. 1942 సంవత్సరమున ఒక రాయబారవర్గము అప్పుడు ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ పర్యులుగ నున్న సర్ ఎ. రామస్వామి మొదలి గారిని సందర్శించి ప్రభుత్వమువారే ఈ పరిశ్రమను స్వాధీనపరచవలయునని కోరిరి. ఈవిషయమై సమీక్షణ సలుప ప్రభుత్వ పరిశ్రమ శాఖాధికారి రాజమహేంద్రవరమువెళ్లిరని కూడ తెలియుచున్నది. కాని ఇంతవరకు యెట్టి నిర్ణయం కలుగలేదు.

1942 సంవత్సరమునందే ప్రభుత్వమువారు పరిశ్రమను స్వాధీనపరచుకొని యుండిన నేటి దినం మిల్లును మూయవలసిన స్థితి యేర్పడియుండదు. తిరువాన్కూరు, మైసూరు, హైదరాబాదు సంస్థానములలోను బొంబాయి, బరోడా, సి. పి. రాష్ట్రాలలోను పేపరుమిల్లు నొకటిగాని మద్రాసు రాజధానికి యిదివరకే మిల్లు. కావున మద్రాసుప్రభుత్వమువారీ విషయమై ప్రత్యేకమగు శ్రద్ధ వహించి, యెందులకు ఈ మిల్లును మూసివేయవలసివచ్చిందో విచారింపవలయునని కోరుచున్నాను. శాంతికం గిరాకి అధికముగ నున్న ఈ సమయంలో ఈ మిల్లును మూసివేయుట ఎంతమాత్రము తగదు. యుద్ధోపయోగకరమగు పరిశ్రమ విషయమై ప్రభుత్వమువారు ఆశ్రద్ధ మాపిరను ఆశతో పరిశ్రమను. రాజమహేంద్రవరమునకు వచ్చియున్న అడ్వైజరు రామమూర్తిగారి ప్రయత్నంగ అన్ని విషయాలు విచారించి తగు నిర్ణయ తీసికొనెదరని నమ్ముచున్నాను.

మదరాసు రేడియో

(10-12-1943 శుక్రవారం)

(వి. యు. యం, 211 మీ) ఉ 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 యస్. పార్థసారథి నాయుడు (సాక్సోఫోను.)

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 1-40 రికార్డులు. 2-10 యస్. పార్థసారథి నాయుడు (సాక్సోఫోను) 2-30 హైస్కూల్ కై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం 5-0 రికార్డులు. 5-30 యం. ఉదయవర్మ రాజా (వీణ) 6-15 రికార్డులు. 6-45 జయశ్రీ మ్మేళనం 7.0 విజయభాస్కరోదయం-తమిళ సినిమా హాల్పర్టు జేనుదాసన్ ప్రసంగం. 7-10 కే శారదాంబాళ్, 7-45 జ్ఞానసంపదగూర్చి తెలుగు ప్రసంగం. 8-0 యం. ఉదయవర్మరాజా (వీణ) 8-45 వి. ఆర్ చంద్ర. 9-45 ప్రపంచవిషయాలు (బి. బి. సి. ప్రసారం. 10-0 నుండి 10-30 రెడ్ క్రాస్ వివిధ కార్యక్రమం.

(87.34; మీ.) ఉ. 7-40 రికార్డులు. 8-0 నుండి 8-30 మదరాసు 1 లో వలె.

(48.78; మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(60.98; మీ.) సా. 4-30 నుండి 6-15; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె 7-0 కే. శారదాంబాళ్, 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-15 నుండి 9-15 మదరాసు 1 లో వలె. 9-15 నుండి 9-30 సంగీతం. 9-30 వి. ఆర్. చంద్ర. 10-0 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, డిసెంబరు 9:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిక్ పప్పు ఆఫీషురకం	75-2-0
,, ,,	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	160-0-0
ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax) Rs.	165-0-0 165-0-0
పెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-0 9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	స్టాకులేదు
పత్తి	
కొన్నూరు	45-15-8 47-1-0

పరమతసహనం

బక్రీదు ఉత్సవంలో రాజగోపాలాచారి ఉపన్యాసం

మదరాసు, డిసెంబరు 9:—

మదరాసు క్రైస్తవులు సంఘము వారు నిన్న సాయంకాలం బక్రీదు సందర్భమున టిప్లికేనులో జరిపిన బహిరంగసభయందు సి. రాజగోపాలాచారిగారు ఉపన్యసించిరి. పలువురు హిందూ పెద్దలు ముస్లిము పెద్దలు వచ్చియుండిరి. ఖాన్ బహదూర్ సాహెబుగారు అధ్యక్షత వహించిరి. ఎస్. ఎం. ఫాసిలు గారు స్వాగత మొసంగిరి.

డా॥ డి. ఎస్. శర్మగారు ధర్మదీక్షత హిందూమతము యొక్క ముఖ్య సూత్రం పరమతసహనము, స్వమతమునందు గాఢ విశ్వాస మని తెలుపబడెననిరి. హిందూమతము త్యాగమును గూడ బోధించుచున్నదనియు, యిటువంటి సభలు వివిధమతముల సఖ్యతకు తోడ్పడు ననిరి.

సి. రాజగోపాలాచారిగారు ఉపన్యసిస్తూ గ్రామాలందు వివాహాలు జరుగుతే హిందువులు ముస్లిములు కూడ ఆహ్వానింపబడుదురనియు, అది సహజమనియు, రాజకీయములందు అట్టి సహజప్రకృతి అంతరించి, యిటువంటి సభలకు తాను వస్తే ముస్లిములేగాక హిందూమహాసభలో చీలికలు కలుగజేయుటకు వచ్చేవంటారనియు నుడివిరి.

పరమతసహనమే గాక స్వయితరుల మతములయందు గౌరవ సానుభూతులు గూడ అలవరచుకోవాలి. హిందువులు ముస్లిములు ఉభయులు భారతీయులే. ఇండియా విడిచి పోయినపుడు యీ ఐక్యత బాగా వెల్లడియగును. ఆశోకుడును, రెండవ ఆశోకుడుగ ప్రవర్తించిన అక్బరును యీ ఐక్యతను పెంపొందించిరి. ఐక్యమత్యమును సత్యమును గనుక దానిని కోరుచున్నాము గాని, యుక్తికొరకు గోరుటలేదు. బక్రీదునందు ఉద్దేశింపబడిన త్యాగము సరిగా అర్థంచేసుకోవాలి. వారిపోయే ఆవును చంపేయడం త్యాగంకాదు. స్వంతగోవును చంపి త్యాగం చేయవచ్చు. ముస్లిములు ఆవుని కొని, దానిచంపుతింటే వారికెట్లు కాదనగలము. అది వారిసొత్తయిపోయింది. వారందరిని ఆవుమాంసం తినడం మాన్పించుటగాని, హిందువులుగ మార్చుటగాని అసాధ్యము. మదరాసులో ఎన్ని ఆవులు చంపబడుటలేదు. అందుచే ముస్లిములు ఆవులను చంపినందుకు హిందువులు కినుక చెందరాదు.

"కల్లు సారాయికన్న ప్రత్యేకంగా ఒంటికి నంటుట ప్రమాదకరము. అదర్శం బలపడిగా వున్నపుడు పేరు పేరుగా ఎందుకానిని సాధించుటకు పనిచేయాలి. ముస్లిములు హిందువుల నాహ్వానించి తమపథలను జరుపుచున్నటులే, హిందువులుగూడ తమ ఉత్సవాలకు ముస్లిములను ఆహ్వానించి ఐకమత్యమును పెంపొందించవలెను" అని రాజగోపాలాచారిగారు తెలిపిరి.

అధ్యక్షులు ముస్లిము లందరు యుద్ధనిధికు సహాయం చేయుదురనియు తెలిపిరి.

ఆంధ్రవిశ్వవిద్యాలయచట్ట సవరణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు, సిండికేటు ఆర్థిక ఆకడమికు కౌన్సిల్సు మూడేండ్లకొకసారి యేర్పాటుచేయుటకును, గంజాం జిల్లాను విశ్వవిద్యాలయ పరిపాలనలోనికి మార్చుచుచును 2 సవరణ చట్టములను డిశంబరు 8 తేదీ నుండి అమలు జరుగునట్లు గవర్నరుగారు అనుమతించిరి.

కళ్లెల రేషనింగు సమాచారం

మదరాసు, డిశంబరు 9:—

మదరాసులో కళ్లెల రేషనింగు (ప్రారంభ కార్యక్రమాల) ఆర్డరు ప్రకారం యీ దినపు సమాచారములను ప్రజలు అధికారు లడిగినపుడు తెలుపవలెనని ఈ వారం గజిటులో ప్రకటించబడెను:—

(1) కుటుంబ యజమానిపేరు, వృత్తి, పై విలాసం. (2) బియ్యం రేషనింగు వివరాలు, (3) నెల ఆదాయం. (ఇది సరిగా తెలుపు సంఖ్య చెప్ప నవసరం లేదు. కాని, 30 మంది 1000 లోపు 50 లేక ఎన్ని వందలలోనో తెలిపినచాలును) (4) కర్రలు, బొగ్గులు యెంత కావాలి. (ఇంట్లో యెంత వున్నది)

శ్రీ కొంతి వెంకటరామమూర్తిగారి కార్యక్రమం

రాజమహేంద్రవరం, డిసెంబరు 7:—

అడ్వయిజరు శ్రీ కొంతి వెంకటరామమూర్తిగారు, ఈ నెల 12-వ తేది ఉదయము 9 గంటలకు, జిల్లాకమర్షల్ మ్యూజియములో, రామారావు ఆర్టుగేలరీ ప్రారంభోత్సవము జరిపెదరు.

డిసెంబరు 15 తే రాజమహేంద్రవరం గవర్నమెంటు ఆర్టు కాలేజి జే. పీరి అధ్యక్షతక్రింద జరగును.

భారత గణిత శాస్త్రజ్ఞుల సభ

అన్నామలై నగరం, డిశంబరు 8:—

అ. భా. గణిత శాస్త్రజ్ఞులసభ అన్నామలై నగరంలో 1943 డిశంబరు 28 తేదీ నుండి 30 తేదీవరకు జరుగునని తత్సభ స్థానిక కార్యదర్శియగు డా॥ ఏ. నరసింగరావుగారు అన్నామలై నగరమునుండి తెలుపుచున్నారు.

గుంటూరు స్త్రీల కళాశాల

శంకుస్థాపనకై ఏర్పాటులు

గుంటూరు, డిసెంబరు 8:—

గుంటూరులో స్థాపింపబడనున్న లేడీ హూప్ స్త్రీల కళాశాలకు మద్రాసు ప్రభుత్వమువారు ఒక లక్షరూపాయలు బుణము ఇచ్చుని గుంటూరు మునిసిపలు సంఘము వారు కోరియుండిరి. ప్రభుత్వమువారీ విషయమై అనుకూలముగ నున్నట్లు తెలియుచున్నది.

11 వ తేదీని ఈ కళాశాలకు శంకుస్థాపన చేయుటకు కావలసిన యేర్పాట్లు పూర్తి అగుచున్నవి. దాదాపు 1500 ఆహ్వానములు పంపబడినవి. వైస్రాయి గారికి, సంస్థానాధీశులకు, సామంత రాజులకు, జిల్లాబోరు అధ్యక్షులకు, పురపాలకసంఘపు చైర్మన్లకు, భారతదేశములో ప్రఖ్యాతి పొందిన స్త్రీలకు, పురుషులకు ఆహ్వానములు పంపబడినవి.

ఇప్పుడు నిర్మించబోవు కళాశాల మొత్తము స్థలము 18 ఎకరములు. ఈ మద్రాసు రాష్ట్రములో యింత విస్తీర్ణ ఆవరణముగల స్త్రీల కళాశాల యింతవరకు లేదు. ఆంధ్రదేశములో ప్రత్యేకముగా స్త్రీలకు కళాశాల యేర్పాటుచేయుట యిదే మొదటిసారి.

టర్కీ యుద్ధంలో చేరునా?

(1 వ పేజి తరువాయి)

టర్కీతో మాట్లాడిన విషయములు ఏమిటి?

ఈసమావేశమునకు హాజరుకావలసినదిగా టర్కీ ప్రెసిడెంటును, రూజవెల్టున్నూ, చర్చిలున్నూ ఆహ్వానించగా నే, టర్కీ ప్రెసిడెంటగు ఇనేనూగారు తమ పార్టీసభ్యుల నందరిని సమావేశపరచి వ్యవహార సందర్భములను క్షుంగుగా చర్చించారు. రూజవెల్టు చర్చిల ఇనేనూగార్ల సమావేశంలో యీ క్రింది విషయములు చర్చింపబడునని రూటరు విలేఖరి ముందుగా తెలియజేసెను. (1) టర్కీకి ఎప్పయి కావలసిన యుద్ధసామగ్రులను ఎప్పయి చేయుట, (2) టర్కీకూడా యుద్ధంలోకి దిగినట్టయితే టర్కీకి మిత్రమండలి ఏవిధంగా సహాయం చేయగలదు? ఇట్టి సందర్భంలో యుద్ధ తంత్రమునందు టర్కీయున్ను మిత్రరాజ్యాలున్నూ కలిసి ఏ విధంగా పనిచేయాలి? (3) యూరోపు ఖండంలోని ఆగ్నేయ భాగంలోని రాజ్యాలతో టర్కీకి సన్నిహిత సంబంధం కలదు. కనుక యుద్ధానంతరం శాంతి ఏర్పడినప్పుడు ఆరాజ్యాలతో టర్కీకి ఎటువంటి ఏర్పాటు ఉండాలి? (4) టర్కీ యుద్ధంలో చేరితే, టర్కీకి కావలసిన సైన్యసహాయం. ఈ విషయములలో మిత్రమండలి చెప్పెడి సమాధానములను బట్టి టర్కీ యుద్ధంలో చేరేసంగతి నిర్ణయింపబడును. ఈ సమావేశ పర్యవసానం ఏవిధంగా ఉన్నప్పటికీ, మిత్రరాజ్యాలతో టర్కీయొక్క సన్నిహిత సంబంధం క్షీణం ఎక్కువవుతున్నది. టర్కీ ప్రభుత్వాధిపతులు కెయిరోకు వెళ్లినందున టెలిఫోను టెలిగ్రాపు సంబంధం టర్కీతో లేకుండా నిలిపివేయబడెను. అందువల్ల సమాచారధారలలో ఇతకంటె ఎక్కువ వర్తమానం రాలేదు.

టర్కీలో అభిప్రాయం

అంకారా, డిశెంబరు 8:—

త్వరలోనే యూరోపుఖండం మీదకు ఒక పెద్ద దండయాత్ర సాగింపబడునని టర్కీలోని వ్యవహారజ్ఞులు చాలామంది తలంచుచున్నారు.

వేబీలు వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పిటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల పార్శిలు కూలీ భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయగలి.

చరిత్రార్థమైన నామములు 8

17 వ డోగ్రా పటాలము



ఈ పటాలములో-కాంగ్రా, హోసియర్పూర్, జమ్మూప్రాంతాల నివాసులైన డోగ్రా తెగవారే వున్నారు. వీరు మొట్టమొదట 1846 లో పంజాబు ఇరిగ్యులర్ సరిహద్దు పటాలములోని ఒకభాగముగా రిక్రూటుచేయబడ్డారు. అప్పటినుంచీ వీరు ఫ్రాన్సు, ఈజిప్టు, పాలస్తీనా, ఇరాక్, సోమాలీల్యాండ్, ఏడెన్, చీనా, బర్మా, మలయా, టిబెట్టు, ఆఫ్ఘనిస్థానము, ఇండియా పశ్చిమోత్తర సరిహద్దులలోజరిగిన అనేక దండయాత్రలలో ప్రతిభవంతముగా పోరాడి ఖ్యాతిగడించుకొంటూ వచ్చారు. అసమాన ధైర్యసాహసములు, అనుపమానమైన సహనశక్తి తమ పెద్దఉద్యోగులవల్ల గౌరవవిశ్వాసములలో వర్తించుట—యివి డోగ్రాల ప్రత్యేకత. 1914-18 జరిగిన మహాయుద్ధములో—యీ పటాలానికిచెందిన ఒక లాన్సు నాయక్,-ఫ్రాన్సులో పోరాడుతూవున్న సమయములో—అవదలో చిక్కిన యిదుపుడు ఉద్యోగులను-తన ప్రాణోపద్రవాన్నికూడా—లెక్కచేయకుండా సాహసించి—కాపాడిన వీరకార్యానికిగాను విక్టోరియా క్రాస్ బహుమానము పొందాడు. ప్రస్తుత యుద్ధములోకూడా యీ యోధులు అనేక భయంకరపరిస్థితులను యెదుర్కొనవలసివచ్చింది. ఈ పటాలము 1941 డిశెంబరు 8 వ తేదీన యుద్ధరంగానికి దరికినది. ఈ పటాలము మలయాలో కోటాభారూదగ్గర చిన్నచిన్న రంపెనీలుగా విభజింపబడి అంతటా వ్యాప్తిచేయబడినది. జపానీయులు మలయాలో కాలుపెట్టి అధికసంఖ్యలతో యెదుర్కొన్నప్పటికీ డోగ్రాలు భయంకరమైన ప్రతిఘటనశక్తిని ప్రదర్శించారు. ఎటువంటి విరామమూ సహకారమూలేకుండా 36 గంటలపోరాటము సాగించిన తరువాత తిరోగమనము సాగించవలసినదిగా ఆజ్ఞాపించబడ్డారు. వివరింపలేనన్ని కష్టాలు అనుభవించి చిక్కుగా పటాలము చేరుకోగలిగినవారు వెంటనే యుద్ధరంగానికి మేము సిద్ధంఅంటూ రచూరయారు. ఆ విషమావస్థలో వారు ప్రదర్శించిన సాహసకార్యములు విజయానికి దారితీయకపోయినా వీరతకు చిహ్నములైన ఆ దళములు శౌర్యప్రదర్శనమునుగురించి సగర్వముగా చెప్పుకొనుటకు ఆ పటాలానికి హక్కు వున్నది.

DUNLOP Foot

"డన్‌లప్" ముందుగా సైనికావసరాలను తీర్చవలసియున్నది. అందువల్ల మీ షూలను పాడుపుగా వాడితీరవలెను. ఎట్లా? వేగాన్ని క్రమంగా హెచ్చించండి, బ్రేకులు మెల్లగా వేయండి: వేగాన్ని ఒక్కసారిగా హెచ్చించడంవల్లనూ, బ్రేకులు అదుపుగా వెయ్యడంవల్లనూ టైరు పైపార త్వరగా అరిగిపోతుంది.

TG.DK.23.4

పార్టు బాలుండు రంగులు & యుకేమిల్సు

39 సంవత్సరముల అనుభవ ఫలమేమనగా ఈ ఉన్నతమైన షాలిమార్ పెయింట్లు, హిందూదేశమున, హిందువులచే తయారు చేయబడినది. అనేక విధమైన రంగులలో దొరకును. రంగుకార్డులు కావలసిన వారికి పంపబడును.

Shalimar

పెయింటు, కలరు & వార్నిషు కంపెని లిమిటెడు

పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు:

మెసర్స్. శ్రీపాద పరసెలరోసు బ్రదర్స్, కాకినాడ, తెనాలి, విశాఖపట్నము, అండ్ పాలకోల్

S.P.58

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.